ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 23RD SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 177 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 23 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 177 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నేడు మేడారం సందర్శనకు సిఎం రాక

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క



## రహదారుల నిర్మాణానికి త్వరగా

# భూ సేకరణ

**భూ సేకరణ విషయంలో మానవీయ కోణం**
**రహదారుల నిర్మాణంపై రైతులకు వివరించాలి**
**రైతులకు తక్షణమే పరిహారం అందేలా చేయాలి**
**చిన్నచిన్న కారణాలతో పనులు ఆలస్యం కారాదు**
**రహదారుల నిర్మాణపై ఉన్నత స్థాయి సమీక్షలో సిఎం రేవంత్**

**హైదరాబాద్,సెప్టెంబర్ 22:**

తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలోమానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలోరహదారుల నిర్మాణంతో కలిగేలాభాలనురైతులకు వివరించి ప్రక్రియను వేగవంతంచేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులనుత్వరగాపరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతనప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపైప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతోసచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు.



## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

# వేడుకలు

**తొలిరోజు బాలా త్రిపురసుందరిగా అమ్మవారు**
**భారీగా తరలివచ్చిన భక్తులు**



విజయవాడ,సెప్టెంబర్22:
వియవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకులు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. కనకదుర్గమ్మ తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. సనాతన ధర్మ సంప్రదాయంలో శక్తి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది.

## ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

**ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ**
**హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి**



**హైదరాబాద్,సెప్టెంబర్22:**
ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు

## సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్

# సుముఖత

**నీటమునిగే భూమికి పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం**



## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

**దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం**
**ప్రజలకు మోడీ బహిరంగ లేఖ**




**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22:**
నవరాత్రి మొదటి రోజైన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు. ఈ లేఖలో ఆయన దేశ ప్రజలందరికీ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. దుకాణదారులు అందరూ 'భారతదేశంలో తయారు చేసిన' ఉత్పత్తులను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. 'మనం గర్వంగా చెప్పుకుందాం - మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ' అని ప్రధాని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన ఏ౯ు సంస్కరణలు అమలులోకి రావడంతో తగ్గిన ఏ౯ు రేట్లు- 375 వస్తువులపై వర్తిస్తాయని పేర్కొన్నారు. ఆటోమొబైల్స్ నుంచి రోజువారీ వినియోగ వస్తువుల వరకు ఈ జీఎస్టీ తగ్గింపు జరిగిందని తెలిపారు. జాతినుద్దేశించి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను సంస్కరణలతో పాటు-, నేటి నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ రేటు- సవరణలతో భారతీయులు ... 2.5 లక్షల కోట్లు- ఆదా అవుతుందన్నారు. ప్రధాని దీనిని 'బచత్ ఉత్సవ్' గా అభివర్ణించారు. తగ్గిన జీఎస్టీ రేట్లు- పేదలకు, మధ్యతరగతికి గొప్ప ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు. ఈ సంస్కరణలతో యువత, రైతులు, మహిళలు,

## సింగరేణి కార్మికులకుదసరా బొనాంజా

**ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 చెల్లింపు**



## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22:**
ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు

# రహదారుల నిర్మాణానికి త్వరగా భూ సేకరణ

జాతీయ రహదారులకునెంబర్ల కేటాయింపు... సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా... తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్నకారణాలతో పలురహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలనుపరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులువేగవంతంచేయాలని సూచించారు.

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన పలు అంశాలపై సెం ఆరా తీసారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలనిఅధికారులకు సూచించారు.. ఆ అంశంపై తాము చర్చించుకున్నామని... ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనేపంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్ఆర్ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వేరు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని...వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. అందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు సుముఖతవ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్రవేయాని సీఎం కోరారు...భారత్ ఫ్యూచర్‌సిటీ–అమరావతి–మచిలీపట్నం 12వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యూచర్ సిటీ–లో తాము డ్రైపోర్ట్... లాజిస్టిక్ పార్క్.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు– చేస్తామని సీఎం తెలిపారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానులమధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకురవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్–విజయవాడల మధ్య 70కిలోమీటర్లు దగ్గరవడంతో పాటు– సరకురవాణాతో భారత దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంతరద్దీ.. ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఉంటుందని సీఎం తెలిపారు. రాష్ట్ర పునర్విభజనచట్టంలోనూ రెండు రాష్ట్రాల మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలనిపేర్కొన్నారని సీఎం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోతక్షణమేరంగంలోకి దిగి పీఎంగతిశక్తి లేదా మరేపథకంలోనైనా ఈ రహదారికి అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటు– అలైన్‌మెంట్ ఖరారు చేయాలని సూచించారు. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నామని... బెంగళూర్–శంషాబాద్ ఎయిర్‌పోర్ట్–అమరావతి మధ్య రైలు మార్గం అవసరమని.. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉంటు–ందని.. లాభసాటిమార్గమని సీఎం అన్నారు. హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో రావిర్యాల– మన్ననూరుకు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శ్రీశైలందేవస్థానం, శ్రీశైలంరిజర్వాయర్, –టైగర్ ఫారెస్ నేపథ్యంలోహైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారని సీఎం తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్‌కు అవసరమైన అనుమతులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్–మన్నెగూడ రహదారిపైమర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి సీఎం సూచించారు. హైదరాబాద్–మంచిర్యాల–నాగ్‌పూర్ నూతనరహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలనే అంగీకరించాలని సీఎం కోరారు. తాము ప్రతిపాదించిన మార్గంతో నూతన పారిశ్రామిక పార్కుల ఏర్పాటుతో పాటు పలు జాతీయ రహదారుల అనుసంధానం పూర్తవుతుందని సీఎం తెలిపారు. మంచిర్యాల–వరంగల్–ఖమ్మం–విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–163జి), ఆర్మూర్–జగిత్యాల–మంచిర్యాల (ఎన్‌హెచ్–63), జగిత్యాల–కరీంనగర్ (ఎన్‌హెచ్–563), మహబూబ్‌నగర్–మరికల్– దియోసుగూర్ (ఎన్‌హెచ్–167) రహదారులకు సంబంధించి భూ సేకరణ... పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయనికలెక్టర్లుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా కాలా నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదలచేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులుత్వరగాచేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించవని సీఎం కలెక్టర్లనుహెచ్చరించారు. భూ సేకరణలోఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడంసరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు– కాలాకుఅభిజాలను అప్‌లోడ్ చేయాలనికలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారనిర్ణయం, పంపిణీ విషయంలోఅలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు– వేస్తామని సీఎం హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దానితో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాథ్ కుమార్ తెలిపారు. దానిపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అసహనవ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలనిసీఎస్‌ను సీఎం ఆదేశించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని సీఎం తెలిపారు. ఈ విషయంలోఅవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్రయాదవ్‌లతో తాను స్వయంగా భేటీ– అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టంఅమలుచేస్తున్నారని సీఎం అన్నారు. నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ఎ÷–లాన్‌కి ఎన్‌హెచ్ఏఐలో ఎటువంటి ప్రొవిజన్ లేకపోవడంతోఅనుమతులుఆలస్యమవుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలోఅవసరమైనవ్యయంభరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలోచొరవ చూపి అటవీఅనుమతులప్రక్రియనుత్వరగా పూర్తి చేయాలనిసీఎస్‌ఆప్షర్లకుతనర్లకు సీఎం సూచించారు. తమకార్యాలయ నిర్మాణానికి హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమి కేటాయించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వారికి అవసరమైన భూమిని చూసి ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తమ విజ్ఞప్తికి సత్వరమే స్పందించి నందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డికికృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డివెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శికె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలువి.శేషాద్రి, కె.ఎస్. శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రిఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శివినయ్ కుమార్ రజావత్, ఎన్‌హెచ్ఏఐ సభ్యుడు (ప్రాజెక్ట్స్) అనిల్ చౌదరి, మోర్త్ రీజనల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌హెచ్ఏఐరీజనల్ఆఫీసర్శివశంకర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శిఅహ్మద్ నదీం తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు

ఆ శక్తి రూపాల్లో అత్యంత పవిత్రం.. శ్రీ బాలా త్రిపురసుందరి దేవి. అమ్మవారు శ్రీ విద్యా ఉపాసనలో బాలారూపిణి తల్లి స్వరూపంగా, విశ్వాన్ని కాపాడే కరుణామయి శక్తిగా ఆరాధించబడుతున్నారు. బాలా త్రిపురసుందరి దేవి చిన్న వయసులోనూ సర్వజ్ఞత, సర్వశక్తులను కలిగి ఉన్న దివ్యరూపిణి. అమ్మవారి రూపం బాలిక వలె సుందరంగా ఉండటమే కాక, ఆ రూపంలో అంతులేని దైవ గాంభీర్యం నిక్షిప్తమై ఉంటుంది. త్రిపురసుందరి అనే పదమే మూడు లోకాలను తన సౌందర్యం, శక్తి, కరుణతో పాలించే తల్లిని సూచిస్తుంది. భక్తుల జీవితంలో సౌఖ్యం, ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం లక్ష్యం. ప్రత్యేకంగా బాలారూపంలో దర్శనమివ్వడం ద్వారా నిర్మలత్వం, పావిత్ర్యం, సులభ సాంద్రతను మానవాళికి బోధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. బాలా త్రిపురసుందరి దేవిని ఆరాధించడం ద్వారా.. విద్యా, బుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని.. జీవితంలో అడ్డంకులు తొలగిపోతాయని.. కుటుంబంలో సౌఖ్యం, శాంతి నెలకొంటుందని.. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం.బాలా త్రిపురసుందరి రూపం మనకు ఒక శాశ్వత సందేశం ఇస్తుంది. శక్తి వయసుతో కాక, ఆత్మస్వరూపంతో నిర్ణయించబడుతుంది. చిన్నారి రూపంలోనూ మహా శక్తి దాగి ఉంటుందని తల్లి చూపిస్తుంది. ఇది మానవునికి వినయం, పావిత్ర్యం, శక్తి ఈ మూడు ఒకేసారి ఎలా కలిసివుండగలవో బోధిస్తుంది.

భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ, కరుణాస్వరూపిణిగా కాపాడే బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన, నేటికీ విశేషంగా కొనసాగుతోంది. ఆమె అవతారం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాక, నిత్యజీవితంలో సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఇకపోతే అమ్మవారికి పూలతో అర్చన చేయడం ఆనవాయితీ.

నవరాత్రి సమయంలో దుర్గాదేవికి ఎర్ర మందార పువ్వులను అర్పిస్తారు. ఎందుకంటే ఎరుపు రంగు ధైర్యం, బలం, శక్తిని సూచిస్తుంది. మందారాన్ని దుర్గాదేవికి ఇష్టమైన పువ్వుగా భావిస్తారు. ఇంకా, ఇది కోరికలను నెరవేరుస్తుందని, విజయం, శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఎరుపు మందార పువ్వు దుర్గాదేవి ఉగ్ర శక్తిని సూచిస్తుంది. ఈ పువ్వును సమర్పించడం వల్ల అమ్మవారు తమకు శక్తిని ప్రసాదిస్తారని భక్తుల నమ్మకం. దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, భక్తుల కోరికలు నెరవేరుతాయి. వారు జీవితంలో విజయం పొందుతారు. మందార పువ్వును సమర్పించడం వల్ల కుటుంబంలో ఆనందం, శ్రేయస్సు, సంపద, అదృష్టం పెరుగుతాయి. ఈ పువ్వును సమర్పించడం వల్ల ప్రతికూలత తొలగిపోతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. మందార పువ్వు ప్రేమ, ఆప్యాయతకు చిహ్నం, కాబట్టి దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, ఒక వ్యక్తి నిజమైన ప్రేమ, ఆనందాన్ని పొందుతారు. అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు భారీగా చేరుకున్నారు... పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

## ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐ÷ఎంఐ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు– తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు– వివరించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ–మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీటైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు అందరూ గొప్ప ప్రయోజనం పొందుతారని అన్నారు. పండుగ సీజన్‌లో జీఎస్టీ తగ్గింపు అనేది ప్రజలకు మరింత ఆదా అవుతుందన్నారు. కొత్త జీఎస్టీ విధానం మధ్యతరహా, చిన్న వ్యాపారాలపై చూపే సానుకూల ప్రభావాన్ని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఇది పోటీ–తత్వాన్ని, ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని అన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో స్నాక్స్, కాఫీ, నెయ్యి, పనీర్, వెన్న, కెచప్, జామ్, డ్రై ఫ్రూట్స్, ఐస్ క్రీం వంటి రోజువారీ వినియోగ వస్తువులపై రేట్లు– తగ్గుతాయి. టీ–వీలు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు వంటి వస్తువులపై కూడా పన్ను తగ్గించారు. హోటళ్లపై 12శాతంనుంచి 5శాతానికి జీఎస్టీ తగ్గించారు. క్యాన్సర్, జన్యుపరమైన, అరుదైన వ్యాధులకు కీలకమైన ప్రాణాలను రక్షించే మందులను పూర్తిగా పన్ను నుంచి మినహాయించారు.

## నగరంలో మరోమారు కుంభవృష్టి

### భారీ వర్షంతో తల్లడిల్లిన రాజధాని

హైదరాబాద్,సెప్టెంబర్ 22 : రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు– అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు– జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చిబౌలి, హై–టెక్ సిటీ–, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అంబర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు– పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్–రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనదారులకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు– హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడతాయని హెచ్చరించింది. ఆ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతానికి ఆనుకొని ఉన్న మయన్మార్–దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

## సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా

హైదరాబాద్,సెప్టెంబర్22: దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ–సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 ఇవ్వనున్నట్లు– తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సింగరేణి సంస్థలో 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ.819 కోట్లు– బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ.5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు– కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితుడిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయ మన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి స్పందిస్తూ అది రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు.

## వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

### అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి సూచన

హైదరాబాద్,సెప్టెంబర్ 22: వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు– చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు– అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు– సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు– చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు–, విద్యుదీకరణ ట్రాన్స్‌ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ–లొకేట్ చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌ఘఢ్ సుముఖత

రాయ్‌పూర్,సెప్టెంబర్ 22

: తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు ఎన్ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో 6.7 టీఎంసీ సామర్థ్యంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. రామప్ప–పాఖాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు నీరు అందుతుంది. వరంగల్, సూర్యాపేట్, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాలకు లబ్ధి చేకూరుతుంది. నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు సమ్మక్కసాగర్ పరిష్కారం దక్కుతుంది. 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్‌తో భారీ ఇంజనీరింగ్ డిజైన్ కింద మూడు పంప్‌హౌసులు, క్రాస్ డ్రైనేజ్ వర్క్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించ నున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 73 హెక్టార్ల భూభాగం నీట మునిగే అవకాశం ఉంది. పరిహారం, పునరావాసం భరించేందుకు తెలంగాణ సిద్ధం అని ఛత్తీస్‌ఘడ్ సిఎంకు మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఐబీ– ఖరీఫ్‌పూర్ సబ్‌మెర్జెన్స్ స్టడీ ఫైండింగ్స్ అమలు చేస్తామని ఉత్తమ్ తెలిపారు. ఎన్ఓసీ జారీకి ముందే అడ్వాన్స్ చెల్లింపులు ఇవ్వడానికి తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు.

## నేడు మేడారం సందర్శనకు సిఎం రాక

ములుగు,సెప్టెంబర్22(: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ షబరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ– చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డి ఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు– చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్భంగా భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు–పాట్లు– లేకుండా చూడాలని, ప్రతి విభాగాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క–సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్శనగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

# ఒకటవ వార్డు రగుడులో శాశ్వతంగా అభివృద్ధి పనులు "చేపట్టాలి"

## -మైసమ్మ కుంట చెరువు కబ్జాకు గురి కాకుండా హద్దు రాళ్లు పాతించాలి
## -జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న కాంగ్రెస్ నాయకుడు బూర యాదగిరి

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల పట్టణం మున్సిపల్ లో విలీన గ్రామమైన రగుడు ఒకటవ వార్డు లో శాశ్వతమైన అభివృద్ధి పనులు లేక వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు సామాజిక కార్యకర్త బూర యాదగిరి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజావాణి లో అడిషనల్ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం లోని విలీన గ్రామమైన ఒకటో వార్డు రగుడు, జ్యోతి నగర్, చంద్రంపేట పలు ప్రాంతాలలో సీసీ రోడ్లు లేవని మట్టి రోడ్లు ఉన్నాయని వర్షం పడడంతో డ్రైనేజీ లేక గుంతలుగా ఏర్పడి నీరు నిలిచి దోమలు చేరుతూ ప్రజలకు విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. తక్షణమే సీసీ రోడ్లు, డ్రైనేజీలు పలు అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.

**మైసమ్మ కుంట చెరువు కబ్జాకు గురికాకుండా హద్దురాళ్ళు పాతించాలి**



ఒకటవ వార్డు రగుడులోని మైసమ్మ కుంట చెరువు లో 1294, 1296, 1297 గల సర్వే నంబర్ లో 13 ఎకరాల 34 గుంటల విస్తీర్ణతతో భూమి ఉన్నదని ఈ భూమి కబ్జాకు గురి కాకుండా హద్దు రాళ్లు పాతించాలని అన్నారు. మైసమ్మ కుంట చెరువు లో నుంచి రగుడు నుండి మల్కాపేట రిజర్వాయర్ కు సొరంగం వెళ్లిందని రగుడు చెరువులో ఓపెన్ పాయింట్ పెట్టి సొరంగం పనులు చేశారని అన్నారు. సొరంగం పన్నులు చేసేటప్పుడు మొరం బండరాళ్లు తీసి మైసమ్మ కుంట చెరువులోకి నీళ్లు వచ్చే కాల్వలకు అడ్డంగా వేశారని దీనివల్ల వర్షం నీళ్లు చేరకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులతో మైసమ్మ కుంట చెరువు లోకి నీళ్లు వచ్చే విధముగా కాల్వలకు మరమ్మతు చేయాలని అన్నారు. దీనివల్ల అనేకమంది రైతులకు వందల ఎకరాలకు నీరు అందే అవకాశం ఉన్నదని అన్నారు.

# డ్రైనేజ్ కోసం తీసిన గుంత





## ప్రమాదంలో ఇల్లు కంపు కొడుతున్న నీళ్లు పట్టించుకోని అధికారులు

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 22(అక్షరం న్యూస్)**
ఓదెల గ్రామంలో డ్రైనేజీ కాల్వ కోసం తీసిన గుంత ప్రమాదంలో ఇల్లు కంపబడుతున్న నీళ్లు పట్టించుకోని అధికారులు డ్రైనేజీ కాలువ కట్టడం కోసం విచ్చలవిడిగా తీసిన గుంతలు.ఓ ఇంటి సమీపంలో పునాది కింద పూర్తి మట్టి తొలగించడంతో అక్కడ డ్రైనేజీ నిర్మాణం మర్చిపోయి వదిలేసి పోయారు వర్షాలు దంచి కొడుతుండడంతో ఆ గుంతలో నీళ్లు నిండిపోయి ఇంటికి కట్టిన పిల్లరు నాని కూలిపోయే ప్రమాదం ఉందని అదేవిధంగా ఆ ఇంటి అడుగుభాగం మొత్తం మట్టి పోయి కూలిపోయే ప్రమాదం పొంచి ఉన్నదని అదేవిధంగా గుంతలో విపరీతమైన మురుగునీరు చేరి విపరీతమైన దుర్వాసన వెదజల్లుతూ అనేక విష జ్వరాలకు నిలయంగా మారిందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారూ డ్రైనేజీ కట్టడం మర్చిపోయి అలాగే వదిలేశారు ఆ గుంత నిండా నీటి నిలువలు ఉండి ఇల్లు గులే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామ అభివృద్ధి కోసం డ్రైనేజీ నిర్మాణం కోసం విచ్చలవిడిగా గుంతలు తీయడం జరిగిందని ఆ తరుణంలో ఓదెల రైల్వే స్టేషన్ కి వెళ్లే దారిలో ఓ ఇంటి నిర్మాణం కిందిదాకా మట్టి తీసి వదిలేశారని అది వర్షపు నీటితో నిండిపోయి పూర్తిగా మురుగునీరుగా తయారై విపరీతంగా దోమలు ఈగలు అందులో కీటకాలు తయారై విపరీతమైనటువంటి దుర్వాసన వస్తు విపరీతమైన అంటువ్యాధులకు గురిచేస్తుందని ఇంటికి నిర్మించిన పిల్లరూ అదేవిధంగా దాని కింద ఉన్నటువంటి మట్టి కూలిపోయి ఇంటికి ప్రమాదం ఉందని డ్రైనేజీ కాలువను మాట్లాడతారు వెంటనే నిర్మాణం చేసి ఇది పూడ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నారు గ్రామం నుండి రైల్వే స్టేషన్ పోయే ప్రధాన రహదారి ఇంత పెద్ద ప్రమాదం పొంచి ఉన్న అధికారులు కానీ పంచాయతీ కార్యదర్శి గాని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పనులు విమర్శలకు తావిస్తుంది వెంటనే సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకొని ఇంటికి గాని ప్రజలకు గాని ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని గ్రామ ప్రజలకు కోరుతున్నారు

# ఎన్.హెచ్. హైవే నిర్మాణానికి భూ సేకరణ పూర్తి చేయాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
## జాతీయ రహదారుల భూ సేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ -22 అక్షరం న్యూస్**
జాతీయ రహదారుల నిర్మాణానికి గడువు లోగా భూ సేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం సోమవారం హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర సిఎస్ కె.రామ కృష్ణ రావు లతో కలిసి జాతీయ రహదారుల నిర్మాణం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్ 65 6 లైన్ల విస్తరణ, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్ డిండి ఎన్ హెచ్ 764 నాలుగు లైన్ల విస్తరణ, ఎన్.హెచ్ 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల విస్తరణ, హైదరాబాద్ మంచిర్యాల కారిడార్ 4 లైన్లో గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనుల అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,లి ఎన్.హెచ్ అధికారులు , రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ రహదారులకు మొదటి ప్రాధాన్యతగా భూ సేకరణ పూర్తి చేయాలని అన్నారు.ఎన్.హెచ్ 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ఈ రొడ్డు పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ




ప్రక్రియను పర్యవేక్షిస్తూ భూ బదలాయింపు వేగవంతం చేయాలని, ఆర్డీవో స్థాయి అధికారులకు ప్రత్యేక బాధితులు అప్పగించాలని సీఎం సూచించారు.
భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్ లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులనిర్మాణంలో కోల్పోతున్న అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయ భూములు గుర్తించి అడవుల పెంపకం పనులు ప్రారంభించాలని, అటవీ శాఖ ద్వారా అవసరమైన అనుమతులు త్వరగా సాధించేందుకు అధికారులుసమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ. శివయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి పెట్టుబడులు భావితరాలకు మార్గదర్శకాలు..

## గేటెడ్ కమ్యూనిటీ ఇళ్లలో అధునాతన జీవితం ...
## హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రస్తుత ఆధునిక యుగంలో నాణ్యమైన జీవితం గడపాలంటే గేటెడ్ కమ్యూనిటీ లో హౌస్ కొనుగోలు చేయడం, పెట్టుబడులతో భావితరాలకు మార్గదర్శకంగా నిలవడం అనివార్యమైందని హెచ్ఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ఉపేందర్ అన్నారు. సోమవారం నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించిన సందర్భంగా ఏ రావు ఎటెర్నో గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ వెంచర్ లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోనే అత్యాధునిక సౌకర్యాలతో, మంచి నాణ్యతతో ఈ ప్రాంతంలో ఎక్కడా లేని షాపింగ్ సెంటర్లు స్విమ్మింగ్ పూల్స్ తో నిర్మాణం చేస్తున్న ఈ వెంచర్ పారిశ్రామిక ప్రాంతానికి వన్నెతెస్తున్నదని



అన్నారు. ఇల్లు కొనుగోలు చేసి నష్టపోయిన వారు ఈ రోజు ఎవరూ లేరని, రాబోయే కాలంలో మరింత ధరలు పెరిగి, భూమి సమస్య పర్మిషన్ల సమస్య, ఇల్లు కట్టలేని పరిస్థితులు నెలకొంటాయని ఆయన అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి ఎఫ్ సి ఐ ఎన్ టి పి సి ఓపెన్ చేసి అనేకమంది ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత తమ జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఈ వెంచర్ మేనేజింగ్ డైరెక్టర్ పుప్పాల విక్రమసింహారావు మాట్లాడుతూ అన్ని అనుమతులతో, ఇంజనీరింగ్ నిపుణులతో నిర్మిస్తున్న 94 గృహాల అపార్ట్మెంట్ అన్ని సౌకర్యాలతో నిర్మిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ లాంటి మహానగరాల్లో నిర్మించే విధంగా ఇక్కడ కూడా ఈ ప్రాజెక్టు చేపట్టామని తెలిపారు. పిల్లలకు ఆటస్థలాలతో పాటు స్విమ్మింగ్ పూల్ కూడా ఉందని, ప్రశాంతమైన వాతావరణంలో నిర్మాణం దాదాపు పూర్తయిందని చెప్పారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో అభినందన్ రావు రామారావు బేతి ప్రభాకర్ రావు సాగి కిషన్ రావు సాంబమూర్తి బొడిగ భరత్ గౌడ్ లక్ష్మణరావు కమల్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సీటు సాధించిన పెద్ద టాక్లి విద్యార్థిని గిరిజ దేశముఖ్



**మద్నూర్ / సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
కామారెడ్డి జిల్లా నూతన డోంగ్లీ మండలం పెద్ద టాక్లి గ్రామానికి చెందిన గిరిజ దేశముఖ్ కు వైద్య కళాశాలలో సీటు సాధించడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. పెద్ద టాక్లి గ్రామానికి చెందిన రాజేశ్వర్ దేశముఖ్ చిన్న కూతురు గిరిజ దేశముఖ్ ఎం. బి. బి. యస్. లో సీటు సాధించడం పట్ల ఉమ్మడి మద్నూర్, డోంగ్లీ మండలాల ప్రజలు, గ్రామస్తులు, బంధు మిత్రులు అభినందనాలు తెలిపారు. పెద్ద టాక్లి గ్రామంలో దేశముఖ్ కుటుంబ సభ్యురాలుకు వైద్య సీటు రావడం తో గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడ్డది. గ్రామానికి చెందిన యువ నాయకుడు విలాస్ గైక్వాడ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని విద్యాను కొనసాగిస్తే విజయం తనంతట లభించడం జరుగుతుందని తెలిపారు. మారు మాల గ్రామాల నుండి విద్యార్థులు మంచిగా చదివి వైద్య వృత్తి కోర్సులలో సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజ దేశముఖ్ ను ఆదర్శంగా తీస్కొని ఉమ్మడి మండలాల విద్యార్థులు మంచిగా చదివి మరికొందరు వైద్య సీట్లు సాధించి తల్లిదండ్రుల గ్రామ పేరు ప్రాముఖ్యత సాధించాలని కోరారు. గిరిజ దేశముఖ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సూచనలు, సలహాలతో మంచిగా చదివి లక్ష్యం తో సీటు సాధించడం జరిగిందని తెలిపారు. వైద్య విద్యా పూర్తి చేసుకొని గ్రామ స్థాయిలలో వైద్యం అందిస్తానని తెలిపారు.

## పొట్టి గుబ్బడి తండాలో రూ. 30వేల గుట్కాలు స్వాధీనం



**జనగామ జిల్లా /రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 22:**
మండలం లో ని పొట్టిగుబ్బడి తండాకు చెందిన బానోతు శ్రీను ప్రజలకు హాని కలిగించే గుట్కాలను నిలువ చేశాడని పోలీసులకు సమాచారం రావడంతో సోమవారం రైడ్ చేసి పట్టుకున్నారు. స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ కథనం ప్రకారం.. హెడ్ కానిస్టేబుల్ కే. నరసయ్య మాదారం గ్రామ పరిసరాల్లో పెట్రోలింగ్ లో ఉండగా పోలీసులకు సమాచారం వచ్చిందని ఎస్సై చెప్పారు. ఆ సమాచారం మేరకు పొట్టిగుబ్బడి తండాకు వెళ్లి శ్రీను ఇంట్లో తనిఖీ చేయగా రూ.30 వేల విలువైన అంబర్ గుట్కాలు నిల్వచేసి ఉన్నట్లు గుర్తించి ఆ గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని కిరాణా షాపులకు సప్లై చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఎస్సై వివరించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. ఇదిలా ఉంటే ఈ గుట్కాల విలువ ఎమ్మార్పీ ప్రకారం రూ. 30 ఉండగా బహిరంగ మార్కెట్లో వీటి విలువ లక్షకు పైగా ఉంటుందని భావిస్తున్నారు.

## వేరువేరు ఘటనలో ఇద్దరు ఆత్మహత్య

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 22 :**
వంట సరిగా వండలేదని మామ మందలించడంతో ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఓ యువతి ఆత్మహత్య చేసుకోగా.. మహిళా సంఘంలో రూ.లక్ష అప్పు చేసి కోడలుకు ఇవ్వగా కుటుంబంలో గొడవలు రావడంతో ఓ వృద్ధురాలు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ కథనం ప్రకారం కోమల్ల గ్రామానికి చెందిన మహిళ నీల రాధిక (34) ను ఆమె మామ నీల గురువయ్య అన్నం సరిగా వండలేదని మందలించడంతో గొడవ జరిగి తీవ్ర మనస్తాపంతో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఈనెల 20న ఆత్మహత్యలు పాల్పడింది. కాగా, వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలి తల్లి కనకలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మరో ఘటనలో యాపలగడ్డ తండాకు చెందిన మూడు ఖాళీ (62) అనే వృద్ధురాలు మహిళా సంఘంలో తెచ్చిన లక్ష రూపాయల్లో నుండి రూ.50 పెద్ద కోడలు మమతకు ఇచ్చింది. దీంతో ఆ కుటుంబంలో గొడవలు కావడంతో ఈనెల 19న ఇంట్లోని సజ్జకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆమె కూడా సోమవారం మృతి చెందింది. భర్త మూడు రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఈ రెండు ఆత్మహత్య కేసుల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ యాదవ్ తెలిపారు.

# దుర్గమాత మండపాలను సందర్శించిన గోదావరిఖని ఏసీపీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను సోమవారం రాత్రి గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ , గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ దుర్గామాత విగ్రహాలను సందర్శించి అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడుతూ.... మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నవరాత్రులు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండపాల ప్రాంతాలలో బ్లూ క్లోట్స్ పెట్రో కార్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించాలని,పాయింట్ బుక్స్ చెక్ చేయాలని సూచించారు.



# స్థానిక సంస్థ ఎలక్షన్స్ ఎప్పుడు వచ్చిన బిజెపి దే విజయం.

**కార్యకర్తలే బిజెపి గెలుపుకు పునాది**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషితో అభివృద్ధి సాధిద్దాం.**
**బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్**

**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్:**
స్థానిక సంస్థల ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా గాని బిజెపి పార్టీ దే యమని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కార్యకర్తలే బిజెపి గెలుపుకు పునాది కేంద్ర మత్రి బండి సంజయ్ కృషితోనే అభివృద్ధి సాధ్యమవుతదని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బూతు అధ్యక్షుల ప్రక్షాళన కార్యక్రమం ఈనెల 25 తారీకు నుండి పరిశీలన కార్యక్రమం ఉంటుందని ఎవరైతే పార్టీకి సమయం ఇవ్వని కార్యకర్తలు స్వచ్ఛందంగా తప్పుకొని నూతన కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలని అప్పుడే పార్టీ ప్రతిష్ట కోసం పనిచేసిన వారు అవుతారని వారు అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తో అనేక నిధులు తెప్పించి అభివృద్ధి కార్యక్రమంలో ముందుంటామని అలాంటప్పుడు ప్రతి కార్యకర్త కు న్యాయం జరుగుతుందని , అప్పుడే బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనాలు



చేపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, దొంగల రవి తదితరులు పత్రిక సమాజంలో ఉన్నారు.

## సన్న వడ్లకు బోనస్ పైసలు ఇప్పించాలని కలెక్టర్కు వినతిపత్రం



**ఓదెల /పెద్దపల్లి సెప్టెంబర్ 22(అక్షరం న్యూస్)**
సోమవారం సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి జిల్లా పరిపాలన అధికారి కోయ శ్రీహర్షకి రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తానన్న డబ్బులు రాకపోవడంతో వాటిని వెంటనే ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి మాట్లాడుతూ
యాసంగి సీజన్లో చాలామంది రైతులకు సన్నబడ్లకు బోనస్ పైసలు రాలేదని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా చెప్పి ఇప్పటివరకు బోనస్ పైసలు చాలామంది రైతులు వేయకపోవడం బాధాకరమని వెంటనే బోనస్ పైసలు ప్రభుత్వంతో మాట్లాడి డబ్బులు వేసే విధంగా చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని కలెక్టర్లు కోరినట్టు తెలిపారు

# కూతురుకు తల్లి కిడ్నీ దానం...

**ఆపరేషన్ ఖర్చుల భారం భరించలేని పేద కుటుంబం... ఆర్థికంగా ఆదుకోండి**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.**
ఎన్ టి పి సి కృష్ణ నగర్ కి చెందిన ఇంటర్మీడియట్ చదువుతున్న కూనారపు సిరి గత ఏడు సంవత్సరాలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ పేషంట్ గా ఉన్నారు. ఎన్టిపిసి ప్రాంతంలో సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తున్న కూనరపు పోచం, వెంకటలక్ష్మి కూతురైన సిరి డయాలసిస్ చికిత్స చేపించుకుంటూనే ఆన్లైన్లో చదువుకొని ఇంటర్ పాస్ అయింది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆమె టాపర్గా నిలిచింది. కూతురి బాధ చూడలేక తల్లి వెంకటలక్ష్మి తన కిడ్నీ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. అయితే



హైదరాబాదులోని కిమ్స్ ఆస్పత్రిలో 20 లక్షల రూపాయిగా ఖర్చు అవుతుంది. ఇంత డబ్బు తమకు లేదని వారు దాతల సహకారాన్ని కోరుతున్నారు.అక్టోబర్ 06వ తేదీన కిడ్నీ మార్పిడి ఆపరేషన్ ఉన్నది. ఆపరేషన్ కి సుమారు 20 లక్షలు ఖర్చు అవుతుంది. సెంట్రింగ్ పని చేస్తూ రెక్కాడితే గాని డొక్కాడని ఈ పేద కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ సమాచారం తెలుసుకుని వారాహి ఆటో మోటివ్స్, విజన్ టెక్నాలజీస్ అధినేతలు కూర మహేశ్వర్ రెడ్డి , ఏరెడ్డి వేణు మాధవ్ రెడ్డి తమ వంతుగా ఈ పాప ఆపరేషన్ కొరకు 10 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సమాచారం అందిన ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేయడానికి, ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 9 9 5 90 5 9 7 9 5 చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.
దాతలు ముందుకు వచ్చి తమ పాప ఆపరేషన్ కొరకు ఆర్థిక సాయం చేయాలని తమ పాప ప్రాణాలు కాపాడాలి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా సైబర్ నేరల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్**



**కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర పండుగలైన బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బతుకమ్మ దసరా పండుగల సందర్భంగా దొంగతనాలు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పండుగను దృష్టిలో పెట్టుకొని ఊర్లోకి వెళ్లే ప్రజలు సమీప పోలీస్ స్టేషన్ లేదా బిట్స్ సిబ్బందికి సమాచారం అందించాలని ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇవ్వాలని, నగదు బంగారం వంటి విలువైన వస్తువులను బ్యాంకులో భద్రపరచుకోవాలని మండల ,గ్రామాల ప్రజలకు సూచించారు. అనుమాదాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి గాని సమాచారం అందివ్వాలని ఎస్సై ప్రజలకు తెలిపారు. పండుగల సందర్భంగా సైబర్ నేరగాళ్లు అనేక లాటరీల పేరుతో నకిలీ ఆఫర్లతో సైబర్ నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఎలాంటి మెసేజ్ గాని, క్యూఆర్ కోడ్స్ వచ్చిన వాటిని ఓపెన్ చేయకుండా ఉండాలని ప్రజలకు సూచించారు.

# జాతీయ రహదారుల అభివృద్ధికి తక్షణ చర్యలు అవసరం

**రాజమార్గానికి ...సేవా,అనుసంధాన మార్గాలు నిర్మించండి**
**సీఎం రేవంత్ ని కోరిన మంత్రి తుమ్మల**
**ప్రధాన సమస్యలపై సీఎంకు మంత్రి తుమ్మల లేఖ**
**రహదారుల అవసరాల దృష్ట్యా ప్రాధాన్యత కల్పించండి**
**ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్డు కల్పించండి**
**ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు 7 కిలోమీటర్లు అనుసంధానించాలి**
**జగ్గయ్యపేట, కొత్తగూడెం నేషనల్ హైవే మంజూరుకు మంత్రి వినతి**
**రహదారుల నిర్మాణంతో పరిశ్రమలు, పర్యాటక రంగం అభివృద్ధి**
**కలెక్టర్లు నేషనల్ హైవే అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ను లేఖ ద్వారా కోరిన తుమ్మల**



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)**
జిల్లాలో జాతీయ రహదారి అభివృద్ధి, అనుసంధాన రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లాలో రవాణా సౌకర్యాల మెరుగుదల,పారిశ్రామిక పురోగతికి రహదారుల విస్తరణ, అనుసంధానంతో సాధ్యమవుతుందని తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్లు, నేషనల్ హైవే అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో లేఖ ద్వారా ఈ అంశాలను తుమ్మల ప్రస్తావించారు. రహదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి తుమ్మల లేఖలను అందించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను వారికి వివరించారు. ఖమ్మం%–%దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే (జాతీయ రహదారి)కి ఖమ్మం నియోజకవర్గ పరిధిలో రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.
ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు పూర్తి అయ్యేలా ఖమ్మం – కొరివి రోడ్డు నుండి నూతన కలెక్టరేట్ (అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే) వరకు7 కిలోమీటర్ల రహదారిని. రింగ్ రోడ్ కు అనుసంధానంగా తక్షణం మంజూరు చేయాలని సీఎంను కోరారు.
జగ్గయ్యపేట%–%కొత్తగూడెం వయా బోనకల్, వైరా, తల్లాడ నేషనల్ హైవే ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ కేంద్రానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ రహదారులు పూర్తి చేస్తే ఖమ్మం జిల్లాలో పరిశ్రమలకు, వాణిజ్యానికి, పర్యాటక రంగాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం, పాల్వంచ, మణుగూరు, అశ్వాపురం వంటి పారిశ్రామిక పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రాద్రి రామాలయం కొత్త శోభ సంతరించుకొని ఉందని పేర్కొన్నారు. అలాగే పలు ప్రముఖ పుణ్యక్షేత్రాలు సులభంగా అనుసంధానమవుతాయని పేర్కొన్నారు. దీంతో ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా సారపాక నుండి కాలేశ్వరం వరకు వయ అశ్వాపురం, ఏటూరి నాగారం జాతీయ రహదారిని మంజూరు చేయాలని, బూర్గంపాడు నుండి జంగారెడ్డిగూడెం వరకు వయ ములకలపల్లి, దమ్మపేట వరకు నూతన జాతీయ రహదారిని మంజూరు చెయ్యాలని కోరారు. రహదారుల విస్తరణ, బైపాస్ అనుసంధానం, కొత్త నేషనల్ హైవే మంజూరుపై దృష్టి సారించాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రజా రవాణా, పరిశ్రమలు, పర్యాటక రంగాల అభివృద్ధి కోసం ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ కేంద్రానికి పంపితేనే ప్రాంతీయ ప్రజలు నిజమైన లాభం పొందుతారని మంత్రి అభిప్రాయపడ్డారు.రహదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ తక్షణ ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

**ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన**



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 22 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ అల్లె%శీ%కి శ్రీనివాస్ అన్నారు ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని విధి నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తరచూ పరీక్షలు చేయించుకోవాలన్నారు ఈ వైద్య శిబిరంలో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి వారిచే గుండె సంబంధిత పరీక్షలైన 2డి ఎకో ఈసీజీతో పాటు బీపీ, షుగర్ కు సంబంధించిన పరీక్షలను గుండె వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్ డాక్టర్ లు నిర్వహించారు శ్రీ విరాజ్ ఆసుపత్రి, పెద్దపల్లి వారిచే ఉచిత దంత పరీక్షలు, విద్యార్థినీ విద్యార్థులకు మహిళా డాక్టర్ చే పరీక్షలు, శరత్ మాక్స్ విజన్ వారిచే కంప్యూటర్ తో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి సుమారుగా 350 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ రజినీ దేవి, పూదరి దత్తాగౌడ్, డా.రాజ్ కుమార్, డా.విష్ణు చంద్రిక, ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి ప్రతినిధి గజవెల్లి గణేష్, ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

## కేసముద్రం మున్సిపల్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష.

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్ :-**
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేసముద్రం మున్సిపల్ అధికారులతో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపనగా నిర్మిస్తున్న వంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎవరికి అన్యాయం జరగొద్దని అధికారులకు సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఆధార్ మిస్ మ్యాచ్, బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్, రేషన్ కార్డ్ వెరిఫికేషన్ లాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అంతేకాకుండా మున్సిపల్ అధికారులు ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కేసముద్రం మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ అధికారులు,మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,రావుల మురళీ,కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)**
జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పట్టణం, మండల కేంద్రం, గ్రామాల్లో సద్దుల బతుకమ్మ కార్యక్రమాల కోసం తగిన ప్రదేశాలను గుర్తించి, ముందుగానే లైటింగ్, సౌండ్ సిస్టమ్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనేందున భద్రతా చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.నదులు, చెరువులు, వాగులు, జలాశయాల వద్ద జరిగే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఇరిగేషన్ శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ సమగ్రమైన బందోబస్తు, చర్యలు చేపట్టాలని, రెస్క్యూ టీంలను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది, అంబులెన్స్, అత్యవసర ఔషధాలను వేడుకల ప్రాంగణాల్లో సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మ ప్రత్యేక గుర్తింపు పొందిందని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలలో కూడా బతుకమ్మ వేడుకలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. శుభ్రత, భద్రత, సాంప్రదాయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చి జిల్లా మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.



# ఎల్లారెడ్డి పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం



**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 22/ అక్షరంన్యూస్:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవా లు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సోమవారం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి శ్రీ శ్రీశ్రీ ముత్యాల పోచమ్మ ఆలయంలో చైత న్య యూత్ హిందూ యువసేన ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ ఉత్సవాలు భక్తుల నుఆధ్యాత్మికఆనందంతో నింపాయి మొద టి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపురసుంద రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమి చ్చారు ఉదయం వేకువజామునే భక్తులు ఆలయానికి చేరుకుని భవాని దీక్షను స్వీక రించారు అనంతరం పండితులు వేద మం త్రాల మధ్య అమ్మవారి ప్రతిష్ఠాపన చేశారు అభిషేకాలు అలంకరణలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి ఈ కార్యక్ర మం భక్తుల మధ్య ఉత్సాహాన్ని నింపి ఆల య ప్రాంగణాన్నిశక్తిస్వరూపంగా మార్చింది శరన్నవరాత్రి ఉత్సవాలుఈ ఏడాది పదకొం డు రోజులపాటుకొనసాగనున్నాయని ప్రతి రోజు అమ్మవారు విభిన్న అవతారాల్లోదర్శ నమిస్తారని నిర్వాహకులు తెలిపారు చైత న్య యూత్ మరియు హిందూ యువసేన సభ్యులు ఈ ఉత్సవాలనుసజావుగా నిర్వ హించడంలో కీలకపాత్రపోషించారు ఈ సం దర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హిందూసంస్కృతిని పరిరక్షించడంయువ తను ఆధ్యాత్మిక మార్గంలో ప్రేరేపించడమే తమలక్ష్యమని పేర్కొన్నారు.

ఎల్లారెడ్డి పట్ట ణంలోని భక్తులు ఈ ఉత్సవాలకు పెద్ద ఎ త్తున తరలివచ్చిఅమ్మవారిఆశీస్సులు పొం దారు కార్యక్రమంలో సభ్యులుప్యాలాల రా ములు సంగమేశ్వర్ పప్పు వెంకట్ రమేష్ ప్రభాకర్ శివప్రసాద్ విద్యాసాగర్ నవీన్ అ ర్జున్ గౌడ్ సాయి భాను అర్జున్ ఫణి కిరణ్ రాహుల్ సూర్య కపిల్ తరుణ్ సాయిరాజ్ భాస్కర్ మధు చందు సంజయ్ ఈశ్వర్ వి నీత్ నాగబాబుసన్నీనిహాళ్ మాత స్వాము లు తదితరులు పాల్గొని ఉత్సవాలను విజ యవంతం చేశారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

## దేశ ప్రజలందరికీ దసరా పండుగ కానుకగా జీఎస్టీ తగ్గింపు -బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్:** దేశ ప్రజలందరికి దసరా పండుగ కానుకగా జీఎస్టీ తగ్గింపు చేసినా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు అన్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబ్ 28 శాతం నుంచి 18 శాతం తగ్గింపు నిర్ణయం వల్ల మధ్యతరగతి ప్రజలందరికీ మేలు జరుగుతుందని, ఎలక్ట్రానిక్ పరికరాలపై తగ్గింపు, టూ వీలర్ పై గరిష్టంగా 15000 రూపాయలు, కార్ల ధరల పై లక్షా నుండి నాలుగు లక్షల వరకు తగ్గింపు వల్ల మధ్య తరగతి ప్రజలకు లాభం చేకూరుతుందని, అలాగే స్లాబ్ 12 శాతం నుండి 5 శాతం తగ్గింపు వల్ల ఇంట్లోకి వాడే నిత్యావసర ధరలు తగ్గనున్నాయని, 5 శాతం ఉన్న స్లాబ్ మొత్తం మినహాయింపు ఇవ్వడం వల్ల అత్యవసర మందుల ధరలు, రోజు వాడే బిపి, షుగర్ మందుల ధరలు తగ్గనున్నాయి అని తెలిపారు, మోడీ దేశంలోని ప్రజలకు మేలు చేస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే గార్లు జీఎస్టీ పై తప్పుడు ఆరోపణలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని, ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలకు మేలు జరిగే సూచనలు చేయాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు అప్పం మధు యాదవ్, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, బల్సుకూరి రాజేష్, ఉడుగుల మహేందర్, బొజ్జ శరత్, ఎమనగండ్ల రామస్వామి, గట్టు రాకేష్, ఆకుల పోచయ్య, ఆకుల తిరుపతి, మ్యాదరి శంకర్, సిరియాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# శక్తి సహితమే శివం - శక్తి రహితమే శవం

## : తాడేపల్లి హనుమత్ ప్రసాద్

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 22 అక్షరం ప్రతినిధి**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ డిబి రావు ముఖ్యఅతిథిగా, వనవాసి కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి తాడేపల్లి హనుమత్ ప్రసాద్ ముఖ్య వక్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను, పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు. ఎక్కడ ప్రకృతి విపత్తులు సంబంవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ ఉప్పెన ఐనా.. నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా.. సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు. శక్తి సహితమే శివం శివం... శక్తి రహితమే శవం శవం... కాబట్టి అందరూ సంఘటితమై ఉండాలన్నారు. అందుకోసం ఐదు అంశాలపై సూచించారు. 1)కుటుంబ విలువలు కాపాడాలి. 2)స్వదేశీ వస్తువులను వాడాలి. 3)పర్యావరణ పరిరక్షణ. 4)పౌర విధులకు కట్టుబడటం. 5) సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి అదృశ్యం



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 22/ అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన 45 ఏళ్ల మొహమ్మద్ హమీద్ ఈనెల 18 న హైదరాబాద్ నుండి బస్సులో ఎల్లారెడ్డికి బ యలుదేరి నాలుగు రోజులైనా ఇంతవరకు ఇంటికిచేరలేదనిఅతని కుటుంబ సభ్యులు తెలిపారు అతను మతిస్థిమితం కోల్పోయి ఉన్నాడనిఎక్కడైనా అతని ఆచూకీ తెలిస్తే 9948829872 నెంబర్ కు సమాచారం ఇ వ్వాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులు పంటల వివరాల నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి ఏం .సూర్యనారాయణ



**కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్:** మండలంలోని రైతులందరూ 2025-2026 వానకాలం వేసిన పంటల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందులో ప్రతి ఒక్క రైతు వారు వేసిన పంట సంబంధించిన వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముప్పిడి సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి రైతు తను వేసిన పంట వివరాలను తమ క్లస్టర్ పరిధిలోని ఏఈఓ లకు తెలియజేయాలని దాని ద్వారా వారు పండించిన పంటకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఒకవేళ రైతులు పంట వివరాలను నమోదు చేసుకొనట్లయితే తమ పంటకు సీసీఐ గాని వరి కొనుగోలు సెంటర్లో గానీ అమ్ముకునే అవకాశం ఉండదని దీనిని రైతులు గమనించాలని అన్నారు. రైతులందరూ వెంటనే పంట నమోదు కార్యక్రమాల్లో తమ యొక్క పంట వివరాలను నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపారు. పంటల వివరాల నమోదు కార్యక్రమం చివరి తేదీ అక్టోబర్ 1న ముగుస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రకటనలో తెలిపారు.

# నష్టపరిహారం కోసం రోడ్డెక్కిన రైతన్న

## రైతులకు మద్దతు పలికిన మాజీ ఎమ్మెల్యే: జాజాల

## పంట నష్టానికి ప్రతి రైతుకు ప్రతి ఎకరా కు50 వేలుచెల్లించాలి

## నష్టపరిహారానికి జాప్యం చేస్తే మరో ఆం దోళన తప్పదు

## ఆర్ డి ఓ హామీతో రైతుల రాస్తారోకో విరమణ




**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 22/ అక్షరంన్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షా లకు తీవ్రంగా నష్టపోయిన పంటలకు పరి హారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నాగారె డ్డిపేట మండల కేంద్రంలో సోమవారం మం డలానికి చెందిన వివిధ గ్రామాలరైతులు వ రద బాధితులు ఎల్లారెడ్డి మెదక్ రోడ్డుపై బై ఠాయించి పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహిం చారు భారీ వర్షాలకు నాగిరెడ్డిపేట మండ లంలోని మంజీరా నది పరివాహక ప్రాంత గ్రామాలైన మాల్ తుమ్మెద గోలిలింగాల వా డి చినూరు నాగిరెడ్డిపేట బంజారా తండా లింగంపల్లివెంకంపల్లి తాండూరుమాటూరు మాసంపల్లి ఆత్మకూరు జలాల్ పూర్ ఎర్రా రం గ్రామాలకు చెందిన రైతులు తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు ఈ కార్యక్ర మానికి రైతులకుమద్దతుగా ఎల్లారెడ్డి మా జీఎమ్మెల్యే జాజాలసురేందర్ హాజరయ్యా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజీరా నది వరదతో పాటు నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో పంటలునీట ము నిగి రైతులకు భారీ నష్టం కలిగి21 రోజులు గడిచిన అధికార యంత్రాంగం ఇంతవరకు స్పందించకపోవడం బాధాకరమని మండి పడ్డారు దీనికి తోడు కొన్ని గ్రామాల చెరువు లు కుంటలకు గండ్లు పడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిన ఇంతవరకు ప్రభుత్వం నుం డి ఎలాంటి సహాయం అందకపోవడం దుర దృష్టకరమని అన్నారురెండు గంటలపాటు సాగిన రాస్తారోకో కారణంగా ఎల్లారెడ్డి మెద క్ ప్రధాన రహదారిపై వాహనాలు రాకపోక లు పూర్తిగా నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది పోలీసులు ఆర్డీఓ జోక్యం చేసుకొనివారం రోజుల్లో పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుంటుం దని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమిం చారు ఈ కార్యక్రమంలో రైతుసంఘం నా యకులు బొల్లు నరసింహారెడ్డి మాజీ జడ్పి టిసి మనోహర్ రెడ్డి రాజదాస్ జయరాజ్ ముదాం సాయిలు ఆదిమూలం సతీష్ కు మార్ అరవింద్ గౌడ్ పృథ్వీరాజ్ తదితరు లు వివిధ గ్రామాల రైతులు బి ఆర్ఎస్ నా యకులు పాల్గొన్నారు

## పెద్ద పండుగకు పస్తుండాల్సిందేనా....

### సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు

### బతుకమ్మ ఆడి నిరసన తెలిపిన హాస్టల్ డైలీ వర్కర్లు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 22 /అక్షరం న్యూస్:**
గత పది రోజుల నుండి సమ్మె చేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా తెలంగాణ పెద్ద పండుగ అయిన దసరా కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇకనైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి మా న్యాయమైన డిమాండ్లను నివేదించాలని కోరుతూ హాస్టల్ డైలీ వేస్ కార్మికులు ఐటిడిఏ కార్యాలయ ఆవరణతో పాటు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ ఆడి పాడి తమ నిరసనను తెలియజేశారు. పది నెల జీతాలు విడుదల చేయాలని పని భద్రత కల్పించాలని జీవో నెంబర్ 527 ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 కనీస వేతనాన్ని అందించాలని కోరుతూ ఆశ్రమ పాఠశాల డైలీ ఇమేజ్ కార్మికులు చేస్తున్న సమ్మె 11వ రోజుకి చేరుకుంది. సోమవారం డైలీ వెజ్ కార్మికులు బతుకమ్మతో ప్రదర్శనగా వెళ్లి ఐటిడిఏ పిఓ కార్యాలయం ఎదుట స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో బతుకమ్మ ఆడి పారి తమ నిరసనను తెలియజేశారు ఈ సందర్భంగా సిఐటి పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు కడుపు నింపే కార్మికులు పది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రజా ప్రతినిధులు గాని ప్రభుత్వ పెద్దలు గాని పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమైతే గిరిజన కార్మికులు మాత్రం కుటుంబాలతో కలిసి పస్తులు ఉండే పరిస్థితి రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకువచ్చారని విమర్శించారు. ఎమ్మెల్యేలతో మాట్లాడిన మంత్రులతో మాట్లాడిన సమస్యకు పరిష్కారం చూపని నేపథ్యంలో కార్మికులు బతుకమ్మతో తమ ఆవేదనను వెల్లబోసుకుంటున్నారని దసరా నాటికి కార్మికులకు రావలసిన పది నెల వేతనాలను విడుదల చేసి వారి కడుపు నింపాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హీరాలాల్ పద్మ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు'

## ఆదర్శ రైతు శ్రీ పోటు రంగారావు కు ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్ :**
ఇటీవల "యూత్ ఫర్ యాంటీ కరప్షన్" సంస్థ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమ రైతు విభాగంలో ఎన్నుకొని సన్మానించిన పోటు రంగారావు ను ఐటీసీ, టి యన్ టి యు సి, మిత్రపక్షాలు మరియు రైతు సోదరులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొని పోటు రంగారావు ను సన్మానించడం జరిగింది. భద్రాచలం నందు గల కాకతీయ ఫంక్షన్ హాల్ ( కమ్మ సంఘం బిల్డింగ్ ) నందు ఐ టి సి, టి యన్ టి యు సి అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో కమ్మ సంఘం కమిటీ సభ్యులు హోమ్ నీడ్స్ రామారావు,వీరయ్య , చల్లగుల్ల నాగేశ్వరరావు పాల్గొని రంగారావు ని సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా వక్తలు రంగారావు అటు కార్మిక నాయకుడిగా రాష్ట్ర ప్రభుత్వం చే శ్రమశక్తి అవార్డుని పొందడంతో పాటు వ్యవసాయ రంగంపై ఉన్న మక్కువతో తన వయసును పట్టించుకోకుండా వందల ఎకరాలలో జామ్ ఆయిల్ ను సాగు చేస్తున్నారు అని కొనియాడారు ఈ సన్మాన కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు , ఐ టి సి పరిశ్రమ డిప్యూటీ జనరల్ మేనేజర్ చంగల్ రావు, టి యన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమాచినేని రత్నాకర్, గల్లా నాగభూషయ్య, మహబూబాబాద్ తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకులు కొండపల్లి రామచంద్రరావు, పినపాక తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టం నారాయణ దొర, బూర్గంపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్ రావు, భద్రాచలం సిపిఎం నాయకులు నర్సారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కడారి వెంకటేశ్వరరావు , భద్రాచలం టిఆర్ఎస్ నాయకులు మానే రామకృష్ణ , బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి , కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఇంగువ రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, టిఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి ఐ టి సి పరిశ్రమ కాంట్రాక్టర్లు పాకాలపాటి దుర్గాప్రసాద్, సత్యనారాయణ , టి యన్ టి యు సి ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొని పోటు రంగారావు గారిని సన్మానించడం జరిగింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మత్తమాలలో స్వస్తి నారీ శక్తి అభియాన్

### 75బి80 మంది మహిళలకు వైద్య పరీక్షలు డాక్టర్ : శరత్ కుమార్

**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 22/ అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి మండలంలోని మ త్తమాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నివృత్తి తెలన్ ఎండి మెడిసిన్ మద్నూర్ నుండి సోమవారం క్యాంపు నిర్వహణ కొ రకు జిల్లాఅధికారులుతరలివచ్చారు డాక్ట ర్ నివృత్తి తెలన్ ఆధ్వర్యంలో మహిళలకు సాధారణవైద్యపరీక్షలు నిర్వహించారుఇట్టి క్యాంపులో 75 నుంచి80 మందిమహిళల కు జనరల్ చెకప్ నిర్వహించినట్టు డాక్టర్ శరత్ తెలిపారు మహిళలకు ఆరోగ్య పరీ క్షలతో పాటు16 మంది మహిళలకు బిపి 1 2 మంది మహిళలకు డయాబెటిక్ కేసులు నలుగురికి క్షయవాదినిర్ధారణపరీక్షలునిర్వ హించారుపదిమందిమహిళలకు రక్తనమూ నాలు సేకరించి టీవీ హబ్ కి నిర్ధారణ కొర కుపంపించినట్లు ఆయనతెలిపారు రెండవ సారి నిర్వహించిన హెల్త్ క్యాంప్ లో హెచ్ ఈఓజనార్ధన్ సూపర్వైజర్ రాణి ఏఎ న్ఎంఎం ఆశా వర్కర్లు పిహెచ్ సి సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు





# టీబి రహిత గ్రామాలే లక్ష్యంగా జమ్మికుంటలో టీబి ఛాంపియన్ శిక్షణ కార్యక్రమం

### హుజురాబాద్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ. డాక్టర్ చందు



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్:**
కరీంనగర్ జిల్లా వైద్యాధికారి, డి టి సి ఓ ఆదేశాల మేరకు క్షయ నివారణ విభాగం, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ – టీబి అలర్ట్ ఇండియా వారి సహకారం తో వావిలాల, ఇల్లందకుంట,చల్లూరు పిహెచ్ సి వైద్య బృందం ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో టీబి చాంపియన్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి హుజురాబాద్ దిప్పుడి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ చందు, ఇల్లందుకుంట పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసిదాస్, రోసోర్స్ పర్సన్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్ సురేందర్, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహనరెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుండా ఉంటుందని సూచించారు. ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదు వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ భారత ప్రధాని ఆదేశాల మేరకు 2025నాటికి మన దేశంలో టీబి ని లేకుండా చేయడానికి అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని మంచి ఆహారం తీసొకొవాలని వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావడం ద్వారా భారత దేశంలో టీబి వ్యాధిని అంతమోందించ వచ్చని సూచించారు .

ఈ టీబి ఛాంపియన్ శిక్షణా కార్యక్రమం కొరకు హెల్త్ సబ్ సెంటర్ వారీగా పి హెచ్ సి సిబ్బంది సహకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణ పై శిక్షణ ఇస్తున్నామన్నారు.శిక్షణ అనంతరం వారిచే గ్రామాలలో టిబి వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయడం జరుగుతుందని అని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఇల్లందకుంట పి హెచ్ సి మెడికల్ ఆపిసర్ డాక్టర్ తులసిదాస్ తెలిపారు.జిల్లా క్షయ నివారణ విభాగం, జనరల్ హెల్త్ సిబ్బంది మరియు ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ సమన్వయంతో ఈ టీబి ఛాంపియన్ /కమ్యూనిటీ ఎంగేజిమెంట్ కార్యక్రమాల ద్వారా ప్రజలలో టీబి వ్యాధిపైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ కరీంనగర్ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రభాకర్ తెలిపారు.

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావుకి బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ సంస్థ గుర్తింపు

### భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 22/ అక్షరం న్యూస్ :**
సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావు హార్ట్ బైపాస్ సర్జరీని జయించి పవర్ లిఫ్టింగ్ క్రీడలో నేషనల్ స్థాయికి వెళ్లి 4 బంగారు పతకాలు అజేయం గా నిలిచిన మొదటి వ్యక్తి భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుంచి, మన తెలంగాణ రాష్ట్రం నుంచి, మన భారతదేశ నుంచి ఎన్నికైన ఛాంపియన్ 73 సంవత్సరాల వ్యక్తి నా శిష్యుడు డివి శంకర్రావు అని చెప్పడానికి గర్విస్తున్నాను. అంతేకాకుండా భద్రాచలం సిటీ స్టైల్ స్టైల్ జిమ్ లో జాయిన్ అయిన ఆరు నెలల అణతి కాలంలోనే పట్టుదల కటోర శ్రమ, ఆయనకు ఉన్న అలైన్మెంట్ దృష్ట్యా డాక్టర్ల పర్యవేక్షణలో మరియు శోభన్ నాయక్ కృష్ణాజి ల ప్రోత్సాహ ఫలితమే ఈ విజయం ఈ రెండు రికార్డ్స్ ను" బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్స్" న్యూఢిల్లీ సంస్థ అన్ని ప్రూఫ్స్ ను , రికార్డ్స్ ను పరిశీలించి ధ్రువీకరించుకొని అఫీషియల్ గా ఈ-మెయిల్ ద్వారా నిర్ణయాన్ని తెలియజేయడం జరిగింది. ఈ గుర్తింపు కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా సమాజానికి ఒక మార్గదర్శకం ముఖ్యంగా పెద్దవారికి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి, ఇది స్ఫూర్తి కలిగించే ఉదాహరణ. ఏ వయసులోనైనా సంకల్పం, క్రమశిక్షణ శ్రమ ఉంటే ఆరోగ్యాన్ని తిరిగి పొందవచ్చునని, కొత్త గమ్యాలను చేరుకోవచ్చునని, ఇది నిరూపిస్తుంది. నేను కోచ్ గా చెప్పదలుచుకున్నది ఏమిటంటే డిసిప్లిన్ తో కూడిన వ్యాయామం, సక్రమ ఆహారం, పట్టుదల ఉంటే వృద్ధాప్యాన్ని కూడా ఒక గొప్ప బలం గావించుకోవచ్చు. డివి శంకరరావు స్ఫూర్తిదాయకమైన ప్రయాణం ప్రతి ఒక్కరికి ఒక జాగృతి కలిగిస్తుంది. ధైర్యం ఉన్న వీర త్యాగంతో కూడిన అద్భుత కార్యాలు బలమైన సంకల్పంతో కటోర శిక్షణతో సాధించిన విజయం అని చెప్పవచ్చు. ఈ ఈ రికార్డు సాధించిన డివి శంకర్రావు పట్టణంలో పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు క్రీడా సంఘాల బాధ్యులు పట్టణంలోని ఐఎంఏ గ్రీన్ భద్రాద్రి సభ్యులు భద్రాద్రి కళాభారతి వారు బ్రాహ్మణ సంఘం వారు స్టేట్ బ్యాంక్ అసోసియేషన్ వారు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు తదితరులు అభినందించడం జరిగింది.




# ఇసుక ర్యాంపులలో మూడు శాతం నిధులు ఏజెన్సీలో నిరుపేద గిరిజన దివ్యాంగుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలి

### భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అన్నంసత్తిబాబు

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 22 /అక్షరం న్యూస్ :**
జిల్లాలో మంజూరు చేసిన ఇసుక ర్యాంపులలో మూడు శాతం నిధులు ఏజెన్సీలో నిరుపేద గిరిజన దివ్యాంగుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ ప్రకారం ప్రత్యేకంగా ఇసుక ర్యాంపు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రస్తుతం నడుస్తున్న ఇసుక ర్యాంపులలో నిరుపేద గిరిజన దివ్యాంగులను సభ్యులుగా చేర్చి వాటిలో వస్తున్న ఆదాయం దివ్యాంగుల కుటుంబాలకి ఖర్చు పెట్టాలని ఈరోజు భద్రాచలం ఐటిడిఏ లో ఈరోజు జరిగిన ప్రజా గ్రీవెన్స్ లో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ కి భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అన్నంసత్తిబాబు ఆధ్వర్యంలో జిల్లాలో దివ్యాంగుల పలు సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది దివ్యాంగులు ఇచ్చిన మెమొరండం పరిశీలించిన ప్రాజెక్ట్ అధికారి పై స్థాయి ఉన్నతాధికారులతో చర్చించి దివ్యాంగుల న్యాయమైన డిమాండ్లపై న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు దివ్యాంగుల సంక్షేమానికి అధికారులు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఊటుకూరి సాయిరాం బుద్ధ శీను రాజేష్ కృష్ణ చైతన్య లక్ష్మయ్య ఆనంద్ కృష్ణకుమారి దుర్గ వీరన్న శివప్రసాద్ ఎన్ శ్రీనివాస్ గడ్డం ప్రశాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# విద్యార్థులు హక్కుల కోసం పోరాడాలి...





## ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు ఉద్యమిద్దాం.. గ్రామ గ్రామాన విద్యార్థి ఉద్యమాలను నిర్మిద్దాం.. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్. ఏఐఎస్ఎఫ్ లో చేరిన పలువురు విద్యార్థులు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/22 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**

విద్యార్థులు తమ హక్కుల కోసం రోడ్డెక్కి పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. సోమవారం చుంచుపల్లి మండలం బూడిదిగడ్డకు చెందిన పలువురు విద్యార్థులు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ లో చేరారు. సంఘంలో చేరుతున్న వారికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ఏఐఎస్ఎఫ్ కండవాలను వేసి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి విద్యారంగంలో అసమానతలు తీసుకురావడానికి కులాల పేరుతో మతాల పేరుతో దేవుళ్ళ పేరుతో పాఠ్యాంశాలను రూపొందించేందుకు ప్రణాళిక రచిస్తుందని విమర్శించారు. నూతనంగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో కళాశాలకు అవసరమైనటువంటి మౌలిక వసతులను కల్పించకుండా, టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా తీవ్ర జాప్యం చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై ఉద్యమాలకు విద్యార్థులు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించాలి అనే లక్ష్యంతో ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ స్వాతంత్ర ఉద్యమం అనంతరం విద్యారంగ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా అనేక పోరాటాలు చేసి నేడు కొద్దో గొప్పో ప్రభుత్వ విద్యా రంగం ఈ స్థాయిలో ఉండటానికి కారణం ఏఐఎస్ఎఫ్ పోరాటాలేనని ఈ తరుణంలో ప్రస్తుతం విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో విద్యార్థి ఉద్యమాలను మరింత బలోపితం చేసుకోవాల్సిన అవసరం ఉందని, గ్రామ గ్రామాన విద్యార్థి ఉద్యమాలను నిర్మించి ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉచితంగా విద్య వైద్యం అందించేందుకు, డిగ్రీలు పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేంతవరకు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ జిల్లా సమితి సభ్యులు రాజ్ కమల్ నాయకులు వరుణ్ కళ్యాణ్ మహేష్ వంశీ సాయి తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కార్మికులకు 34% లాభాల వాటా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /22 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

సింగరేణి చరిత్రలో ఇది మరోసారి ఐఎన్టియుసి నాయకుల కృషి ఫలితంగా కార్మికులకు ఆనందం నింపే లాభాల ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ బి.జనక్ ప్రసాద్, సింగరేణి సంస్థ సీ ఎం.డి, శ్రీ ఎన్ బలరాం నాయక్, డైరెక్టర్స్ మరియు సింగరేణి ఉద్యోగులందరికీ, డిఎల్ఆర్ కార్మికులందరికీ కొత్తగూడెం ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మరియు కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు అభినందనలు తెలియజేయడం జరిగిందిసింగరేణి కంపెనీ 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను లాభాలను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,మొత్తం ?2360 కోట్ల లాభాల్లో 34% ను కార్మికులకు కేటాయించడం జరిగింది.

సింగరేణి లోని పర్మనెంట్ ఉద్యోగులకు 802.4 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఒక్కో కార్మికునికి సగటున లక్షలు అందనున్నాయి,కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేకంగా 5,500 చొప్పున ఇవ్వనున్నారు,పెర్మనెంట్ మరియు కాంట్రాక్టు కార్మికులకు కలిపి సింగరేణి మొత్తం ?819 కోట్లు చెల్లించనుంది.

## సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్న సినీ సంగీత దర్శకుడు బోలె షావాలి....

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 22/ అక్షరం న్యూస్:**

సీతారామచంద్ర స్వామివారిని ప్రముఖ సంగీత దర్శకుడు, బిగ్ బాస్ ఫేమ్ బోలె షావాలి మరియు ఆయన బృందం సభ్యులు.నిన్న జరిగినటువంటి నటరాజ్ ఈవెంట్ మరియు ఎంటర్టైన్మెంట్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఎస్.పి బాలసుబ్రమణ్యం సంగీతలహరి కార్యక్రమానికి నిన్న సాయంత్రం హాజరైన బోలె షావాలి ఈరోజు భద్రాచల సీతారామచంద్ర స్వామివారి సేవలో పాల్గొనడం జరిగింది.

**స్వామివారి దర్శనం అనంతరం బోలె షావాలి మాట్లాడుతూ....**

భద్రాచలం రామచంద్ర ప్రభువును దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని, ఇంకొకసారి భద్రాచలం వచ్చినప్పుడు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకునే అవకాశం ఇవ్వమని స్వామి వారిని కోరినట్టు ఆయన తెలిపారు. రామచంద్ర ప్రభువుని దర్శించుకున్న వారిలో.... టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ప్రముఖ వ్యాపారస్తులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డిపట్ల సత్య లింగం ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్ రాగం సుధాకర్, కొత్త శ్రీనివాస్, సింగర్ నటరాజ్, గౌతమ్ రెడ్డిలితదితరులు పాల్గొన్నారు.



నూతన పత్తి క్రయవిక్రయాలను ప్రారంభించిన

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 22/అక్షర న్యూస్**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు నూతనంగా వచ్చిన పత్తి కొనుగోలు క్రయవిక్రయాలను మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదనందం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్వప్న సదానందం మాట్లాడుతూ రైతులు మధ్య దళాలను నమ్మకుండా రైతులు నేరుగా మార్కెట్ యార్డుకు మీరు పండించిన పంటను తీసుకొస్తే గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. రైతులకు కావలసిన అన్ని సౌకర్యాలను మార్కెట్ యార్డులో కల్పించినట్లు చైర్మన్ తెలిపారు. ముఖ్యంగా రైతులు వారు పండించిన పంటలకు వివరాలను మండల వ్యవసాయ అధికారి లేదా క్లస్టర్ పరిధిలో పంటల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు చేసుకొని యెడల రైతు ల యొక్క పంటను వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గాని సీసీఐ కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయరని వెంటనే రైతులు తమ పండించిన పంటల యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి, పలకవర్గ సభ్యులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**- నాగా సీతారాములును ఘనంగా సత్కరించిన నాయకులు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /22 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**

గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ను సుజాతనగర్ లోని వారి నివాసంలో సోమవారం పాల్వంచ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షులు బాణోత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము నాయక్, లాలు నాయక్, తులసీరాం నాయక్, టెలికం సభ్యులు బోదాస్ కనకరాజు, సీనియర్ నాయకులు కున్సోత్ కిషన్, మంగీలాల్, చంటి, రాజు, కళ్యాణ్, రత్నాకర్ లు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ సేవా కార్యక్రమాలు చేస్తు అందరివాడిగా పేరున్న నాగా సీతా రాములు ప్రజల అవసరాలను గుర్తించి, స్పందించి, అందించే సేవ చేయడంలో మరింతగా ముందుకు సాగాలని కోరారు.

## పదవి బాధ్యతలు స్వీకరించిన బాన్సువాడ పట్టణ ఎస్ఐ : ప్రకాష్



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 22/ అక్షరంన్యూస్:**

బాన్సువాడ పట్టణ ఎస్సైగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన ప్రకాష్ సోమవారంబాధ్యతలు స్వీకరించారు బాధ్య తలు స్వీకరించిన అనంతరం బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డిని ఆయన మర్యాదపూ ర్వకంగా కలుసుకున్నారు

## ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు





**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 22(అక్షరం న్యూస్)**

మండలంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో అదే విధంగా పోత్కపల్లి గ్రామంలో కొమిర కనగర్తి గుంపుల గూడెం ఓదెల మరి వివిధ కూడలిలో వివిధ ఆలయ ప్రాంగణాలలో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారి మాలలు ధరించి మాలలతో అమ్మవారి ధ్యానంతో దుర్గామాతను మండపాలలో కొలువుదీరారు ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజల్లో పాల్గొన్నారు ఇప్పటినుండి తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకుంటారు భక్తులు రకరకాల పూలతో రకరకాల పండ్లతో ప్రతిరోజు ఒక అవతారంతో అమ్మవారిని కొలుస్తారు మండపాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు ఉత్సవ కమిటీ సభ్యులు చేసుకోవడం జరిగింది

# టీవీ రంగంలో రూ.4,286 కోట్ల ఒప్పందం.. రిలయన్స్ చేతికి పారామౌంట్ వాటా




దిల్లీ: భారత టీవీ వ్యాపారంలో తమకున్న వాటాలను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయించనున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం ప్రకటించింది.ఈ మేరకు ఇరు సంస్థల మధ్య 'నిశ్చయాత్మక ఒప్పందం' కుదిరినట్లు వెల్లడించింది. దీనికి నియంత్రణా సంస్థల అనుమతులు లభించాల్సి ఉన్నట్లు తెలిపింది. అలాగే కొన్ని షరతులు కూడా విధించుకున్నట్లు.. వాటికి ఇరు సంస్థలు కట్టుబడితేనే ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది.వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్‌కున్న 13.1 శాతం వాటాలను రూ.4,286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం ఖరారు చేసుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మరోవైపు రిలయన్స్, వయాకామ్ 18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయదలచిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాతే తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని యూఎస్ ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా పారామౌంట్ తమ కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తుందని వెల్లడించింది. ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే వయాకామ్‌లో రిలయన్స్ వాటా 70.49 శాతానికి పెరుగుతుంది. రిలయన్స్ షేరు గురువారం 0.50 శాతానికి పైగా పెరిగి రూ.2,881 వద్ద ట్రేడవుతోంది.ఇప్పటికే భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాలను విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ కంపెనీలు ప్రకటించిన విషయం తెలిసిందే. పలు భాషల్లో 120 టీవీ ఛానళ్లు (కలర్స్, స్టార్ ప్లస్, స్టార్ గోల్డ్ లాంటి వినోద ఛానళ్లుబీ స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్ 18 లాంటి క్రీడా ఛానళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు (జియో సినిమా, హాట్‌స్టార్), దేశవ్యాప్తంగా 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలో అతిపెద్ద సంస్థగా ఇది నిలుస్తుంది. 'ఒప్పందంలో భాగంగా స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుంద'ని ఇరుసంస్థలు తెలిపాయి. విలీనానంతరం సంస్థ విలువ రూ.70,352 కోట్లుగా (8.5 బిలియన్ డాలర్లు) ఉండొచ్చని అంచనా వేసింది. అలాగే సోనీ, నెట్‌ఫ్లిక్స్ లాంటి సంస్థలతో పోటీపడేందుకు విలీనానంతర సంస్థలో రూ.11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది.

# బిజినెస్

## ఈ పోస్టాఫీసు పథకంతో నెలకు 9 వేలు ఆదాయం



కష్టపడి సంపాదించిన సొమ్ముపై ఎంతో కొంత రాబడి అందరూ కోరుకుంటారు. కొందరేమో రిస్క్ చేసి అధిక ఆదాయం వచ్చే పెట్టుబడుల్ని ఆశ్రయిస్తారు.మరికొందరు మాత్రం ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం ఆశిస్తారు. అలాంటి వారికోసం పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ మంచి ఎంపిక. పెట్టుబడికి భద్రత.. స్థిరమైన నెలవారీ ఆదాయం పొందాలనుకొనేవారు ఈ స్కీమ్‌ను పరిశీలించొచ్చు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు ఉద్యోగ విరమణ తర్వాత నెలవారీ ఖర్చుల కోసం కచ్చితమైన ఆదాయం పొందాలనుకొంటే ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుంది.పోస్టాఫీసు అందించే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒకటి. ఇందులో ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టి 5 ఏళ్ల పాటు నెలవారీ ఆదాయం పొందొచ్చు. పెట్టుబడిదారులు డిపాజిట్ చేసిన సొమ్ముకు మార్కెట్‌తో సంబంధం ఉండదు. అంటే మీ డిపాజిట్ సేఫ్ అన్నమాట. స్థిరమైన ఆదాయం అందించే పథకంగా మంచి ప్రజాదరణ పొందింది. ఈ పథకంలో డిపాజిట్ చేయాలనుకుంటే ఈ స్కీమ్ అర్హతలు, వడ్డీ, మెచ్యూరిటీ.. తదితర వివరాలు ఇప్పుడు చూద్దాం..పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో ఖాతాను ఎవరైనా సరే వ్యక్తిగతంగా, జాయింటుగా (గరిష్ఠగా ముగ్గురు వ్యక్తులు) తెరవొచ్చు. 10 ఏళ్లు నిండిన పిల్లల పేరుపై గార్డియన్ (మైనర్ ఖాతా) ఖాతా తెరవొచ్చు.ఈ పథకంలో కనీసం రూ.1,000 పెట్టుబడిగా పెట్టొచ్చు. సింగిల్ ఖాతాలో గరిష్ఠంగా రూ.9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో అయితే గరిష్ఠంగా రూ.15 లక్షలు పెట్టుబడి పెట్టొచ్చు.ప్రస్తుతం ఈ పథకంపై 7.4 శాతం వడ్డీ ఇస్తున్నారు. మెచ్యూరిటీ పూర్తయ్యేవరకు ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తారు. ఈ పథకం కింద లభించే వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుందనే విషయం గుర్తుంచుకోవాలి.ఎంఐఎస్ ఖాతా తెరిచిన తర్వాత ఐదేళ్లకు మెచ్యూరిటీ పూర్తవుతుంది. ముందస్తు ఉపసంహరణ చేస్తే నిబంధల ప్రకారం వడ్డీపై కొంత శాతాన్ని మినహాయించి మిగిలిన మొత్తాన్ని తిరిగి ఇస్తారు.ఉదాహరణకు.. మీకు నెలవారీ రూ.5,550 ఆదాయం రావాలనుకుంటే రూ.9 లక్షలు ఎంఐఎస్ స్కీమ్‌లో డిపాజిట్ చేయాలి. ఇక జాయింట్ ఖాతా తెరిచి రూ.15 లక్షలు డిపాజిట్ చేసిన వారికి రూ.9,250 నెలవారీ డబ్బు వస్తుంది. మీ నెలవారీ ఖర్చు, కావాలనుకొనే ఆదాయం ఆధారంగా మదుపు చేయొచ్చు.

# 7 నిమిషాల మీటింగ్ పెట్టి.. లేఆఫ్‌లు ప్రకటించిన ఐబీఎం




టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది ఆర్థిక మాంద్యం భయాలతో వేలాది మందిని తొలగించిన సంస్థలు.. ఇప్పుడు కృత్రిమ మేధని అందిపుచ్చుకునేందుకు మళ్లీ లేఆఫ్ లు మొదలుపెట్టాయి.తాజాగా టెక్ దిగ్గజం ఐబీఎం తమ సంస్థలో కొంతమందికి ఉద్వాసన పలికింది. మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ డివిజన్లలో లేఆఫ్‌లు ప్రకటించింది.అయితే, కేవలం ఏడు నిమిషాల సమావేశంలో ఈ తొలగింపులపై ప్రకటన రావడంతో ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. ఐబీఎం చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ జొనాథన్ అదాషేక్ ఇటీవల సమావేశం నిర్వహించి.. మార్కెటింగ్, కమ్యూనికేషన్ విభాగాల్లో లేఆఫ్‌లు చేస్తున్నమని ప్రకటించినట్లు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఎంతమందిని తొలగించారన్నదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. దీనిపై ఐబీఎం ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వలేదు.కాగా.. రానున్న ఏళ్లలో చాలా ఉద్యోగాల స్థానంలో కృతిమ మేధను భర్తీ చేయాలని నిర్ణయించుకున్నట్లు గతేడాది కంపెనీ సీఈఓ అరవింద్ కృష్ణ వెల్లడించిన విషయం తెలిసిందే. ఇందుకోసం కొత్త నియామకాలను నిలిపివేయనున్నట్లు తెలిపారు. "రానున్న ఐదేళ్లలో కంపెనీలో దాదాపు 30శాతం ఉద్యోగుల స్థానంలో ఏఐని తీసుకురానున్నాం. ఇందుకోసం మానవ వనరుల వంటి విభాగాల్లో నియామకాలను తగ్గించడం లేదా నిలిపివేయడం చేస్తాం" అని ఆయన ప్రకటించారు. ఐటీఎం ఇప్పటికే గతేడాది పలు విభాగాల్లో వేలాది మందిని తొలగించింది.ఐబీఎం సహా పలు ప్రముఖ కంపెనీల్లో ఈ ఏడాది కూడా లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. 2024లో ఇప్పటివరకు 200లకు పైగా సంస్థలు దాదాపు 50వేల ఉద్యోగాల కోతలు ప్రకటించినట్లు వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## పుల్లల నడుమ పూల గుత్తులు..



పాలపొడి డబ్బా, ఖాళీ గాజు సీసాలు వంటివి ఇంట్లో వృథాగా ఉంటే వాటిని అందమైన గృహోపలంకరణలుగా మార్చుకోవచ్చు. కళాత్మకంగా తీర్చిదిద్ది భోజనబల్లకు కొత్తందనాన్ని తీసుకురావొచ్చు.ఎండిన పుల్లలు లేదా వెదురు బద్దలు సేకరించాలి. జిగురు, పురికొస, రంగురంగుల రిబ్బన్లు సిద్ధం చేసుకోవాలి. ఖాళీ సీసాకు బయటివైపు జిగురురాసి, వరుసగా పుల్లలను అంటించి ఆరనివ్వాలి. ఇప్పుడీ సీసాలో మనీప్లాంట్ లేదా ఏదైనా ఇండోర్ మొక్కనుంచి సరిపడా నీరు నింపితే చాలు. గది కిటికీలో ఉంచితే పుల్లలమధ్య మొక్క పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. లేదనుకోండి.. రంగురంగుల కాగితాలు, వస్త్రాలతో పూల గుత్తులను సిద్ధం చేసి సర్దితే చూడటానికి ఫ్లవర్‌వాజ్‌లా మారిపోతుంది. దీన్ని టీపాయి లేదా భోజనబల్ల మధ్యలో ఉంచితే కొత్తగా కనిపిస్తుంది.

## పురుషులు ఈ 5 చిట్కాలు...

### -పాటిస్తే జుట్టు రాలడం మరియు చుండ్రు సమస్య దరిచేరదు..



చల్లని వాతావరణం మీ జుట్టు యొక్క సహజ షైన్‌ను పాడు చేస్తుంది. మీరు జుట్టు దురద, జుట్టు రాలడం లేదా చుండ్రును అనుభవించవచ్చు. అవును, శీతాకాలంలో ప్రజలు తరచుగా ఎదుర్కొనే కొన్ని జుట్టు సమస్యలు ఉన్నాయి. వాటిని నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. ముఖ్యంగా పురుషులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లని వాతావరణం మీ జుట్టు యొక్క సహజ ప్రకాశాన్ని నాశనం చేస్తుంది. మీరు చలికాలంలో తల దురద, జుట్టు రాలడం లేదా చుండ్రును అనుభవించవచ్చు. అవును, శీతాకాలంలో ప్రజలు తరచుగా ఎదుర్కొనే కొన్ని జుట్టు సమస్యలు ఉన్నాయి.వాటిని విస్మరించడం మంచిది కాదు. ముఖ్యంగా పురుషులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. జుట్టు సంరక్షణ మహిళలకే కాదు పురుషులకు కూడా చాలా అవసరం. చాలా మంది పురుషులు సాధారణంగా తమ జుట్టు ఆరోగ్యం గురించి ఆలోచించరు. పురుషులు తరచుగా జుట్టు సంరక్షణను నిర్లక్ష్యం చేయడానికి ఒక కారణం పొట్టి జుట్టుకు మెయింటెనెన్స్ అవసరం లేదు అనే అపోహ. శీతాకాలంలో జుట్టుకు చాలా శ్రద్ధ మరియు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

**మీ జుట్టుకు నూనె వేయండి :**

చలికాలంలో, మీ చర్మంలాగా మీ తల కూడా పొడిబారుతుంది. ఫలితంగా, జుట్టుకు పోషణ మరియు తేమను అందించడం ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి చాలా ముఖ్యం. నూనె రాయడానికి అత్యంత భావవంతమైన పద్ధతుల్లో ఒకటి. కొద్దిగా కొబ్బరి, ఆలివ్ లేదా బాదం నూనెను మీ తలకు మసాజ్ చేసి, ఒక గంట లేదా రెండు గంటల పాటు అలాగే ఉంచి, ఆపై కడిగే యండి.

**జుట్టును కండిషనింగ్ చేయడం చాలా అవసరం:**

మీ జుట్టును కండిషన్ చేయడం అనేది డ్యామేజ్ కాకుండా రక్షించడానికి దానిపై రక్షిత పొరను ఉంచడం లాంటిది. ఇది మీ జుట్టును తేమగా ఉంచుతుంది. కాబట్టి, మీరు స్నానం చేసిన తర్వాత ఎల్లప్పుడూ కండీషనర్ ఉపయోగించండి.

**అవసరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తినండి**

శీతాకాలపు నెలలలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని నిర్వహించండి. మీ ఆహారం మీ జుట్టు ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. నీరు త్రాగండి మరియు ఆరోగ్యకరమైన ఆహారం తినండి. జంక్ ఫుడ్, వేయించిన ఆహారాలు మరియు చక్కెర అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మీ మొత్తం ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.

టోపీలు మరియు టోపీలు కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, శీతాకాలపు వాతావరణం నుండి మీ చర్మాన్ని కాపాడతాయి. ఇది చల్లని శీతాకాలపు గాలి, మీ ఆఫీసు లేదా ఇంటిలోని మరియు సూర్యుని హానికరమైన కిరణాల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. కాబట్టి, మీరు బయలుదేరే ముందు, మీ తలకు తప్పనిసరిగా స్కార్ఫ్ లేదా టోపిని ధరించండి.

**రోజూ హెయిర్ జెల్‌లను ఉపయోగించవద్దు.**

మీ జుట్టును స్టైల్ చేయడానికి మీరు ప్రతిరోజూ ఉపయోగించే హెయిర్ జెల్స్ జుట్టుకు హాని కలిగిస్తాయి. హెయిర్ జెల్స్ మీ జుట్టును మరియు వివిధ జుట్టు సమస్యలను కలిగిస్తాయి.

## సాంబ్రాణి ధూపం వేద్దామా..!



'సాంబ్రాణి వాసన బానే ఉంటుంది కానీ.. ఆ పొగను ఎక్కువసేపు భరించలేం..!', 'వ్యక్తిగత అవసరాలకు తగినట్లుగా కొత్తకొత్త వస్తువులు వచ్చేస్తున్నట్లు సాంబ్రాణి కూడా తక్కువ పొగతోనూ మంచిమంచి వాసనల్లోనూ దొరికితే ఎంత బాగుంటుందో..!', 'అసలు ధూపం వేయకుండా ఇల్లు సాంబ్రాణి వాసనతో నిండిపోతే..!'...ఇలా కోరుకునేవారికోసం ఇప్పుడు అది కూడా రకరకాలుగా దొరికేస్తోంది తెలుసా...పసిపిల్లలకు తలస్నానం చేయించాక... వాళ్లకు సాంబ్రాణి పొగను వేస్తుంటారు ఇంట్లోని పెద్దవాళ్లు. ఎందుకూ అంటే... తల వెంటనే ఆరిపోతుందనీ, త్వరగా జలుబు చేయదనీ, ఆ వాసన జుట్టుకు పట్టుకోవడంతోపాటూ వాళ్లు మరో రెండుగంటలు ఎక్కువగా నిద్రపోతారనీ చెబుతుంటారు. అందుకే అమ్మమ్మలూ, నానమ్మల కాలం నుంచీ పిల్లలకు సాంబ్రాణి పొగ వేయడాన్ని ఓ సంప్రదాయంగా పాటిస్తున్నారు. అలాగే పూజగదిలో కాస్త సాంబ్రాణిని వెలిగిస్తే, లేదా అప్పుడప్పుడూ దాంతో ఇల్లంతా ధూపం వస్తే పాజిటివ్ ఎనర్జీ సొంతమై... మానసిక సాంత్వన కలుగుతుందనే నమ్మకమూ ఉంది. వీటన్నింటి కారణంగానే నేటికీ సాంబ్రాణి వాడకం తగ్గకుండా కొనసాగుతోంది. అలాంటి సాంబ్రాణి ఇప్పుడు నేటి అవసరాలకు తగినట్లుగా కొత్తకొత్త రూపాల్లోకి మారిపోయి... కోరుకున్న సువాసనలతో, ఆయుర్వేద సుగుణాలతో, నూనె రూపంలో, ఆగరుబత్తీల తరహాలో, తక్కువ పొగ వచ్చేలా... రకరకాలుగా అందుబాటులో ఉంది.కోరుకున్న సువాసనలో...సాధారణంగా అగరుబత్తీలతో పోలిస్తే సాంబ్రాణి వాసన ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. కానీ తయారీదారులు ఇందులోనూ కొత్త పరిమళాల్ని చేర్చడంతో సాంబ్రాణి కూడా తులసి, పసుపు, జువ్వాది, కర్పూరం, విభూది, గంధం... తదితర వాసనల్లోనూ దొరుకుతోంది. అంతేకాదు- వట్టివేరు, జటమానసీ, కమలాఫలం/నిమ్మతొక్కలు తదితరాలు కలిపిన ఆయుర్వేద సుగుణాలతోనూ అందుబాటులో ఉంది. అలాగే, దీన్నుంచి వచ్చే సువాసన ఎంత బాగున్నా సరే.. కొందరికి పొగ పడకపోవచ్చు. ఇలాంటివారికి పొగ తక్కువగా వచ్చేలా లో స్మోక్ అగరుబత్తీలనూ తీసుకొచ్చారు. ధూప్‌స్టిక్స్ కూడా కేవలం సాంబ్రాణి సువాసనకే పరిమితం కాకుండా లావెండర్, జాస్మిన్, రోజ్ వంటి పూల సువాసనలతో పరిమళిస్తున్నాయి.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన వ్యాల్ల హరీష్ రెడ్డి



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం లోని రామగుండం కార్పోరేషన్ 43వ డివిజన్ 5ఇంక్లైన్ లో నివాసముంటున్న రెక్కాడితేనే గాని డొక్కాడని ఆటో డ్రైవర్ చిగురు మధు అనునిత్యం కుటుంబ పోషణకు పాటుపడి తీవ్ర అనారోగ్యంతో పక్షవాతం బారినపడి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఇంటికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సోమవారం మధు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు. మధు ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా కుటుంబ పోషణ, వైద్య ఖర్చుల నిమిత్తం వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ తరపున రూ.10 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లు కార్మికులకు అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని, కేటిఆర్ బర్త్డే సందర్భంగా 'గిఫ్ట్ ఏ స్మైల్' లో బాగంగా రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద అనారోగ్యం తదితర కారణాలతో మృతిచెందిన 20 మంది ఆటో డ్రైవర్ కుటుంబాలకు పది వేల రూపాయల చొప్పున అందజేశామని గుర్తుచేశారు. ఆటో డ్రైవర్లు, పేద కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన అందుబాటులో ఉంటానని, అండగా నిలుస్తానని వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొంటుందని ఇలాంటి పేదవారు అనారోగ్యానికి గురైతే ఆదుకోవాలనే సోయి లేదని, ఇక్కడ అంతా ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసి దోపిడి కూల్చివేతల రాజ్యమేలుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు చెంపపెట్టు పెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎండి జాహిద్ పాష, మీర్ ఫయాజ్ అలీ, వీహెచ్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిగిరి రాము, నడిపెల్లి సాయి, సార్ల ఉదయ్, వంశీ కృష్ణ, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి లో ఘనంగా దేవీ నవరాత్రి వేడుకలు ప్రారంభం



జ్యోతి నగర్ సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం వైభవంగా దేవి శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. వివిధ మండపాలలో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్టాపించారు. పట్టణ పరిధిలోని ప్రధాన కాలనీలలో దేవి నవరాత్రి ఉత్సవాల కోసం ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. స్థానిక పి టి ఎస్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద దుర్గామాత మొదటి రోజు బాల త్రిపుర సుందరి అవతారంలో ఆలయమైన పండితులు శ్రీకాంత్ ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు, అదేవిధంగా టి టి ఎస్ కాలనీ గ్రౌండ్లో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కాలనీవాసులు ఆధ్వర్యంలో దుర్గామాతకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు ఏ బి సి రెడ్డి దాడి శ్రీనివాస్ సిగిరి నారాయణ, రాజేశం వెంకటరెడ్డి పేరం రమేష్ రామాచారి రాజా కిషన్ రావు పాల్గొన్నారు. కృష్ణ నగర్ కాలనీ రాధాకృష్ణ దేవాలయం వద్ద, అన్నపూర్ణ కాలనీలోని వివిధ ఏరియాలలో ఉత్సవ కమిటీలు యూత్ అసోసియేషన్లు దేవీ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా ప్రారంభించారు అదేవిధంగా అన్నపూర్ణ కాలనీ మేడిపల్లి సెంటర్ పి టి ఎస్ కాలనీ దుర్గామాత దేవాలయం తో పాటు పలు కాలనీలో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను కొనసాగిస్తున్నారు.

## తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ బతుకమ్మ చీరలు ఇవ్వాలి

- **జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి**

మహబూబాబాద్/కేసముద్రం/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్:-



కేసముద్రం మండల కేంద్రంలో సోమవారం సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల్లో ఉన్న సభ్యురాళ్లకే చీరలు ఇస్తామనడం సబబు కాదని తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ బతుకమ్మ చీరలు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన విధంగానే మహిళలందరికీ చీరలు అంపిని చేయాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల హామీల్లో భాగంగా అర్హులైన మహిళలందరికీ నెలకు రూ . 2500/లు. రూపాయలు ఇవ్వాలని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

### వీధుల్లో ఆహార పదార్థాలు తయారు చేసే అమ్మేవారు

# పరిశుభ్రత సురక్షిత విధానాలు పాటించాలి...





- **మున్సిపల్ అడిషనల్ కమిషనర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

. వీధుల్లో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించేవారు పరిశుభ్రత , సురక్షిత విధానాలు పాటించాలని అడిషనల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ అన్నారు. లోక్ కళ్యాణ్ మేళా లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమ వారం చిరువ్యాపారులకు భారత ఆహార భద్రత , ప్రమాణాల సంస్థ ( ఎఫ్ ఎస్ ఎస్ ఎ ) రూపొందించిన నియమావళి పై మెప్మా ఆద్వర్యంలో శిక్షకులు ఈశ్వర భరద్వాజ్ చే అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ ఆహారం ద్వారా సంక్రమించే అనారోగ్యాలను నివారించడానికి ఎఫ్ ఎస్ ఎస్ ఎ రూపొందించిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. పని చేసే కార్మికులు శుభ్రతా ప్రమాణాలు పాటించడం , నాణ్యమైన ముడి సరుకులు వినియోగించడం , పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం ఆహార పదార్థాల విక్రయశాలల కు తప్పనిసరని అన్నారు. వ్యాపార అభివృద్ధి కొరకు బ్యాంకుల సహకారంతో వీధి వ్యాపారులకు ఇస్తున్న సబ్సిడీ రుణాలు , క్రెడిట్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , మెప్మా డి ఎం సి మౌనిక , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , ప్రియ దర్శిని , శమంత తదితరులు పాల్గొన్నారు.



2.స్వచ్చతా హీ సేవా కార్యక్రమ లక్ష్యాన్ని నెరవేర్చాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం లింగాపూర్ ఎక్స్ రోడ్డు లో నిర్వహించిన స్వచ్చతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆయన స్వయంగా చీపురు పట్టి శుభ్రం చేశారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జన సమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రాంతాల పరిశుభ్రత పై దృష్టి పెట్టి లింగాపూర్ ఎక్స్ రోడ్డు బస్ స్టాప్ పరిసరాలను పరిశుభ్ర పరిచే కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు . ఈ సంధర్భంగా అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , వార్డు అధికారులు , జవాన్ల తో పాటు ఎకో వారియర్స్ సంస్థ ప్రతినిధులు శివ కృష్ణ , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి ఉద్యోగులకు దసరా లోపు పిఆర్సి ఇప్పిస్తాం...

సిడిపి డిమాండ్ 6 నెలల్లో సాధిస్తాం.. పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తాం.. 75% ఓట్లు వేయండి ....బాబర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి ఉద్యోగులకు దసరా లోపు పిఆర్సి వచ్చే విధంగా కృషి చేస్తామని సెంట్రల్ ఎన్బిసి మెంబర్ బాబర్ సలీం పాషా అన్నారు. సోమవారం రాత్రి ఎన్ టి పి సి మెయిన్ గేటు వద్ద జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల గేట్ మీటింగ్ లో ఆయన ప్రసంగించారు. ఈ నెల వేతనాలతో వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఎన్టిపిసి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇచ్చే గోల్డ్ కాయిన్ వచ్చేవరకు పోరాడుతానని చెప్పారు. బిజెపి ప్రభుత్వం కొత్తగా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు గిఫ్టులు రద్దు చేస్తూ సర్కులర్ జారీ చేసిందని అన్నారు. ఈ విషయంలో బిఎంఎస్ ఏం సమాధానం చెబుతుంది అని ప్రశ్నించారు. 11 ఏళ్ల అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తో మాట్లాడి ఎన్టిపిసి లో రిక్రూట్మెంట్ ఇప్పించలేదని, పిఆర్ఎంఎస్ గడువు తగ్గించలేదని, రామగుండంలో ఓట్లు వేస్తే ఇప్పిస్తావా అని బి ఎం ఎస్ నాయకులను ప్రశ్నించారు. 11 నెలలో 13 సార్లు సమ్మె చేసిన ఏనాడు చర్చలకు పిలవలేదని కార్మికుల అంటే విలువ లేదని, కార్మికుల హక్కుల చట్టాలను రద్దు చేసిన బిజెపికి కార్మికుల వద్ద ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. ఏనాడైనా కార్మికుల హక్కుల కోసం చీఫ్ లేబర్ కమిషనర్ కు లెటర్ ఇచ్చార అని ఆయన ప్రశ్నించారు. పిఆర్సి ఇప్పించిన ఘనత ఐ ఎన్ టి యు సి దే నని అన్నారు. పిఆర్సి తామే ఇప్పించామని చేస్తున్న దుష్ప్రచారం నమ్మవద్దని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా ఐఎన్టీయూసీ ఎన్టిపిసి ప్లాంట్లలో లో జెండాలు ఎగరవేసిన దాని గుర్తు చేశారు. మెజారిటీ ఎక్కువగా ఉన్న కార్మికుల వద్ద విజయం సాధించిందని అన్నారు. రెండు పర్యాయాలు మౌడా ప్లాంట్లో గెలిస్తే బిఎంఎస్ వల్ల కార్యకర్తనే కాపాడుకోలేకపోయిందని, అర్ధరాత్రి తన వద్దకు మౌద ప్లాంట్ నుంచి వస్తే తాను వెళ్లి అక్కడ జిఎం మనోహర్ తో మాట్లాడి కార్మికుని సస్పెన్షన్ ఎత్తివేసి అదే పని స్థలంలో పని చేసే విధంగా కృషి చేసానని అన్నారు. ఎన్టిపిసి కార్మికులకు పెద్ద దిక్కుగా సంజీవరెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నానని చెప్పారు. ట్రాన్స్ఫర్లు ఫాస్ట్ ట్రాక్ ప్రమోషన్లు సిడిపి సమస్యలు నెరవేరుస్తానని, ఇదంతా నిరంతరం జరిగే ప్రక్రియ అని అన్నారు. ఈనెల 25న జరిగే ఎన్నికల్లో 75% ఓట్లు వచ్చే విధంగా ఉద్యోగులు ఓట్లు వేయయాలని, ఉద్యోగుల ఐక్యత చాటాలని అన్నారు. కాగా ఈ గేట్ మీటింగ్ కు మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి కృష్ణయ్య అధ్యక్షత వహించగా ముక్క సుదర్శన్ బాబాయి నరసయ్య మల్లారెడ్డి దామోదర్ రెడ్డి, వేణుగోపాల్ రాజేశ్వర్ సుగుణాకర్ రావు కమలాకర్ రెడ్డి, ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ కిషోర్ పొద్దున రాజేశం చిన్నయ్య జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు భూముల చందర్ అనుమాస శ్రీనివాసు జీన్స్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం టౌన్షిప్లో ర్యాలీ నిర్వహించారు.



## ఎమ్మెల్యే దాతృత్వం



మహబూబాబాద్/కేసముద్రం/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్:-


కేసముద్రం మండలం క్యాంప్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో మాతృలో ఉన్న మంచినీటి బావిలో ఇటీవల కురిసిన బారి వర్షానికి కూలి మోటార్ లేక మంచి నీటి కోసం గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ రమేష్ గారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే తన సొంత నిధుల నుండి 50వేల రూపాయలతో మోటార్ ను కొనిచ్చి ఎమ్మెల్యే పి ఆర్ ఓ గుగులోత్ నరేష్ నాయక్ నీ పంపించి అతను దగ్గరుండి ఆ బావికి మోటార్ బిగించి,స్విచ్ ఆన్ చేసి నడిపించి వచ్చారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దాత్రుత్వానికి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భానోత్ మహేష్,వెంకన్న, సురేష్,ప్రవీణ్,శ్రీకాంత్, గ్రామ సిబ్బందిని గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను దగా చేసిన రాష్ట్ర ప్రభుత్వం

- సింగరేణి
- కేవలం రూ 500 పెంచి చేతులు దులుపుకున్నారు
- వేతనాలు పెంపు ఇతర సమస్యల స్థావన లేదు
- 12న ఇచ్చిన హామీని మరిచిన ఉప ముఖ్యమంత్రి
- సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు)

రామగిరి(పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 22 అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి లో ఈరోజు ప్రకటించిన లాభాల వాటాలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులను దగా చేసిందని కేవలం 500 రూపాయలు పెంచి చేతులు దులుపుకుందని కాంట్రాక్టుకార్మికుల వేతనాల పెంపుదల ప్రస్తావన చేయలేదని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) అధ్యక్షులు దూలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి మధు విమర్శించారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రకటన కోసం ఎంతో ఆశతో ఎదురుచూసిన కాంట్రాక్టు కార్మికులకు నిరాశే ఎదురైంది. బోనస్ చట్టం ప్రకారం చూసిన లాభాల్లో ఉన్న కంపెనీలు కాంట్రాక్ట్ కార్మికులకు 20 శాతం వరకు బోనస్ చెల్లించాలి అలా చెల్లించినాకూడా ప్రతి కాంట్రాక్ట్ వర్కర్ కి 20 వేల రూపాయలు లాభాల వాటా వస్తుంది.గతంలో అనేకమార్లు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై బాధలపై సానుభూతి పలుకులు పలికిన ఇందన శాఖ మంత్రి బట్టి విక్రమార్క గానీ, జీతాలు పెంచుతామని హామీలు ఇచ్చి గెలిచిన కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు గానీ ముఖ్యమంత్రి పక్కనే కూర్చొని ఒక్క మాట కూడా మాట్లాడకుండా బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోయారు. కాంట్రాక్టు కార్మికులలో ఏమి చేసిన మేమే చేయాలంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా తలకాయలు ఊపుకుంటూ వచ్చారు.సింగరేణి యాజమాన్యం దగ్గర నుండి కోట్ల రూపాయల దండుకుంటున్న ఎమ్మెల్యేలు తమ డబ్బుల కోసం కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. ఇది 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను మరోసారి మోసం చేయడం తప్ప మరొకటి కాదు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల యొక్క శ్రమతో



రక్తంతో 6395 కోట్ల రూపాయలు లాభాలు అర్జించిన సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఆ కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించడానికి చేతులు రాకపోవడం దుర్మార్గం. కాంట్రాక్ట్ కార్మికుల లేకుండా ఒక్క రూపాయి కూడా లాభాలను సాధించలేని సింగరేణి యాజమాన్యం ఆ కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో సరైన వాటా ఇవ్వకుండా వేతనాలు పెంచకుండా కార్మిక చట్టాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నది. నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 20 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుండి కూడా సముచిత స్థాయిలో ఇవ్వకపోవడంతో కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తి అలుముకొంటుంది.. ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వేతనాలు పెంచుతామని,లాభాల వాటా పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదు. గత సంవత్సరం కాంట్రాక్ట్ కార్మికులతో పాలాభిషేకాలు చేయించుకున్న ఎమ్మెల్యేలకు మరి ఈ సంవత్సరం తద్దినాలు పెట్టాలా అని ప్రశ్నిస్తున్నాము.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, కోల్ బెల్ట్ ఎంఎల్ ఎ స్పందించి లా భాల వాటాను పునః సమీక్షించి కాంట్రాక్ట్ కార్మికులకు సముచితమైన లాభాల వాటాను ఇప్పించాలని, జి.ఒకి అదనంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంఎల్ ఎ లకు పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి , ఎమ్మెల్యేలకు పడుతుందని హెచ్చరిక చేస్తున్నాముఅన్నారు.



## అమ్మవారి మండపం వద్ద ఘనంగా అన్నప్రసాద వితరణ సేవ



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 22 అక్షరం న్యూస్:

కల్వచర్ల గ్రామంలో శ్రీదుర్గా యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన చేసిన అమ్మవారి మండపం వద్ద భక్తి భావంతో దాతలు ఐతం కుమార్,కురుమల్ల కుమార్,వేముల శ్రీనివాస్,బుస అజయ్,వరాల హరీష్,రెండ్ల కుమారస్వామి ల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ పెద్దలు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహాప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీదుర్గా యూత్ సభ్యులు మాట్లాడుతూ అన్నదానం అనేది అత్యున్నతమైన సేవా కార్యక్రమం. ప్రతి ఒక్కరికీ ఆహారం అందించడం ద్వారా అమ్మవారి ఆశీర్వాదం లభిస్తుంది. ఇటువంటి సేవా కార్యక్రమాలు యూత్ ద్వారా భవిష్యత్తులో కూడా కొనసాగిస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ ప్రజలు, భక్తులు, సేవకులు విశేష సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, డైరెక్టర్ , మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, సుభాష్ మరియు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేము కూడా పేదవారమే, బతుకమ్మ చీరల్లో వివక్ష ఎందుకు

- రేషన్ కార్డు ఉండి ,స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా లేరననే నెపంతో బతుకమ్మ చీరల పథకానికి దూరం చేయటం అన్యాయం
- అర్హులైన పేద మహిళలందరికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని బిజెపి మండల శాఖా డిమాండ్



మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్ :-రేషన్ కార్డు ఉండి స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా లేరననే నేపథ్యంతో బతుకమ్మ చీరల పథకానికి పేద మహిళలను దూరం చేస్తూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిజేపి కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్,ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి, ఉపాధ్యక్షులు నాగరబోయిన చంద్రకళ,చేలగోల వెంకన్న ఆద్వర్యంలో తహసిల్దార్ కేసముద్రం,మండలం,కేసముద్రం మండలం లకు వినతి పత్రాలు ఇచ్చారు.ఈ సందర్భముగా బిజేపి జిల్లా ఉపాధ్యక్షుడు పొడిల నరిసంహ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డు ఉండి స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా లేరననే నెపంతో బతుకమ్మ చీరల పథకానికి దూరం చేయటం అన్యాయం అని అన్నారు.బతుకమ్మ పండుగ నేపథ్యంలో ప్రతీ సంవత్సరం రేషన్ కార్డు ఉన్నవారికి బతుకమ్మ చీరలను పంపిణీ చేసేది.కానీ ఈ సారి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ప్రాతిపదికన కాకుండా.కేవలం స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులుగా ఉన్న మహిళలకు మాత్రమే చీరల పంపిణీ చేస్తామని నిర్ణయించటంతో రేషన్ కార్డు ఉండి,కేవలం స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులుగా లేని కారణంతో అనేమంది మహిళలు ఈ పథకానికి దూరమవుతున్నారు అని అన్నారు.ముఖ్యంగా పల్లెటూర్లలో పట్టణాల వార్డులలో అనేకమంది మహిళలు రేషన్ కార్డు ఆధారంగా గతంలో చీరలు పొందారని ఆ చీరలు నాసిరకంగా ఉన్నప్పటికీ చాలా మంది తీసుకున్నారని అన్నారు. కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ రేషన్ కార్డు ఉండి,కేవలం స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులుగా లేరననే కారణంతో పథకానికి దూరం చేయటం అంటే పేద మహిళల పట్ల వివక్ష చూపడంమే అవుతుందఅని రమేష్ అవేధన వ్యక్తం చేసారు.అర్హులైన పేద మహిళలందరికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని బిజెపి మండల శాఖా తరుపున డిమాండ్ చేసారు. ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి, మాట్లాడుతూ బతుకమ్మ చీరల్లో రేషన్ కార్డు దారులను పక్కనపెట్టడం శోచనీయం అని అన్నారు.ఈ విధానం వలన ఒక్క కేసముద్రం ఉమ్మడి మండలం లోనే సగటున అయిదు వెయిల మంది మహిళాలు , సహాయక సంఘాల్లో సభ్యులుగా జాబితాలో లేని పేద గృహిణులు, పేద కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఒక్క మానుకోట జిల్లావ్యాప్తంగా దాదాపు డెబ్బై అయిదు వేయిల మంది మహిళలు ఈ పథకానికి దూరమవుతున్నారని అన్నారు.బతుకమ్మ చీరల్లో మహిళల పట్ల వివక్ష ఎందుకు అంటూ ఆవేదన వ్యక్తం చేసారు.అర్హులైన పేద మహిలందరికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలనీ సహాయక సంఘాల్లో సభ్యుల జాబితాలో లేని పేద గృహిణుల తరుపున భారతీయ జనతా పార్టీ మండల శాఖ డిమాండ్ చేస్తున్నదని అన్నారు.లేని పక్షంలో పేద మహిళల పక్షాన బిజెపి కేసముద్రం శాఖా తరుపున ఆందోళన కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామడుగు వెంకటాచారి, మండల ఉపాధ్యక్షులు, మంగిశెట్టి నాగయ్య,మల్యాల రాములు, సింగంశెట్టి మధుకర్,బొల్లోజు వీరన్న, బేతి వెంకన్న, చిత్తూజు చక్రధరి,పాల్గొన్నారు .

## ఒకటవ డివిజన్ లో పనిచేస్తున్న సిబ్బందికి దసరా పండుగ నూతన దుస్తులు, నగదును అందజేసిన మడిపెల్లి మల్లేష్



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటో డివిజన్ లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మున్సిపల్ మరియు ఎన్పీడీసీఎల్ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా ఒకటో డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ సిబ్బందికి నూతన దుస్తులతో పాటు కొంత నగదును అందజేశారు అనంతరం మల్లేష్ మాట్లాడుతూ ఒకటోవ డివిజన్ పరిధిలో పనిచేసే రామగుండం కార్పొరేషన్ మున్సిపల్ సిబ్బంది, ఎన్పీడీసీఎల్ సిబ్బంది వీరు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అర్ధ రాత్రి ఫోన్ చేసిన మున్సిపల్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు మరియు ఎన్పీడీసీఎల్ అధికారులకు సమస్య తెలిపిన వెంటనే డివిజన్ కు వచ్చి విద్యుత్ సమస్య పరిష్కారం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని వీరికి డివిజన్ ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు మున్సిపల్ శానిటేషన్ విభాగం వీరి సేవలు ఎంత చెప్పినా తక్కువే డ్రైనేజీలో ఉన్న వ్యర్ధాలను తొలగిస్తూ మా కాలనీలను శుభ్రంగా ఉంచడంలో వీరి సేవలు అమూల్యమైనవని వీరి సేవలు వెలకట్టలేని సేవలని మల్లేష్ అన్నారు మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ సిబ్బంది మిషన్ భగీరథ పైప్లైన్ ఎక్కడ లీకేజీ ఉన్న ఒక్క ఫోన్ కాల్ చేయగానే వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చేస్తున్నారని వీరందరికీ మరొక్కసారి మా డివిజన్ ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు,మా ఒకటవ డివిజన్ ను కంటికి రెప్పలా కాపాడుతున్న ఈ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా నా వంతుగా చిన్న కానక ఇవ్వడం జరిగిందని వీరికి ఈ కానుక ఇవ్వడం చాలా ఆనందంగా అదృష్టంగా బావిస్తున్నానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గుర్రాల మల్లేష్ యాదవ్,మున్సిపల్ సిబ్బంది తోపాటు ఎన్పీడీసీఎల్ సిబ్బంది, పాల్గొన్నారు

### కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై రైతులు

# కృతజ్ఞతగా ఎడ్ల బండ్లతో " అన్నదాత అభినందన యాత్ర "..!

- **కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..!**

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అక్టోబర్ 2 వరకు కొనసాగనున్న లిసేవా పక్వాడ్ అభియాన్లోలి భాగంగా, పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని కుక్కల గూడూర్ గ్రామంలో " లిఅన్నదాత అభినందన యాత్ర " కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాలకుర్తి మండల అధ్యక్షులు లిమెరుగు నరేష్లి ఆధ్వర్యంలో నిర్వహించగాముఖ్య అతిథిగా బిజేపి రామగుండం ఇంచార్జీ లికందుల సంధ్యారాణిలి హాజరై రైతులను ఘనంగా సన్మానించారు. అనంతరం రైతులతో కలిసి ఎడ్ల బండ్లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ'రైతుని రాజుని చెయ్యడమే నరేంద్ర మోడీ లక్ష్యం అన్నారు.రైతుల కోసం ఎన్నో సంస్కరణలు



తీసుకొచ్చిన మహానుభావుడు నరేంద్ర మోడీ అన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా అర్హులైన రైతులకు సంవత్సరానికి ?6,000 రూపాయలు అందిస్తోంది అన్నారు. పంటలు నష్టపోతే ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోంది అన్నారు.చిన్న మరియు సన్నకారు రైతులకు ప్రధాన్ మంత్రి కిసాన్ మాన్ధన్ యోజన ద్వారా వృద్ధాప్యంలో నెలకు ?3,000 పెన్షన్ అందేలా చేస్తోంది అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు, సోయిల్ హెల్త్ కార్డు ద్వారా భూమి గుణాత్మకత వివరాలు, %వ-చీూవీ% ద్వారా ఆన్లైన్ మార్కెట్ సదుపాయం వంటి అనేక పథకాలు అందిచడం జరుగుతుంది అని వివరించారు.ఈ సందర్భంగా రైతులు కూడా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ఎడ్ల బండ్లతో గ్రామంలో ర్యాలీ నిర్వహిండం జరిగిందన్నారు. దేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన నరేంద్ర మోడీ గారికి కందుల సంధ్యారాణి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుక్కల గూడూరు మాజీ ఎంపిటిసి బొడ్డు రాయమల్లు నాయకులు గోపు రామన్న , కొమురె లక్ష్మణ్ .,కంకటి శ్రీనివాస్,జెట్ పట్ తిరుపతి,గండికోట కుమార్, రావుల చిన్నయ్య,పూసల శంకరయ్య,మబ్బు సాయి,జలంధర్ ,రైతులు మేడం మల్లేష్,శంకరయ్య ,తిరుపతి,చొక్కాయ ,రాజయ్య,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## అంకుర్ సీడ్స్ 888 అనే పత్తి మంచి విత్తనం




మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్ :-గాంధీ పురం గ్రామంలో సోమవారం అంకుర్ సీడ్స్ వారి 888 అను పత్తి రకం బానోత్ మంగీలాల్ అనే రైతు ఈ విత్తనం పెట్టగా వివిధ గ్రామాల రైతులకు కంపెనీ ప్రతినిధి గండి శ్రీనివాస్ మాట్లాడుతూ అంకుర్ లో త్రిబుల్ ఎయిట్ అనే పత్తి మంచి విత్తనం అని కాయ సైజు పెద్దగా ఉంటుందని, గింజలు అధికంగా ఉంటాయని బరువు ఎక్కువ వస్తుందని పత్తి తీయడానికి సులువుగా ఉంటుందని రైతులు ఈ విత్తనాన్ని ఎంచుకోవాలని అధిక దిగుబడి వస్తుందని రైతులకు చెప్పడం.ఈ కార్యక్రమంలో రైతు మంగీలాల్ లాల్ సింగ్, రమేష్, దేవా,హనుమాన్ల రామ్ రెడ్డి,సారయ్య,శీను, బొగ్గుల చంద్రం పాల్గొన్నారు.

## ప్రశాంత్ వర్మ అధీర నుంచి పోస్టర్




తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా పీవీసీయూలో రానున్న 'అధీర'పై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. ఇందులో ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచాన్ని చీకటి కమ్మేసినప్పుడు.. వెలుగు రూపం లో ఆశాకిరణం పుట్టుకొస్తుంది' అంటూ 'అధీర' నుంచి ఆసక్తికర పోస్టర్‌ను పంచుకున్నారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సూపర్ హీరో ఫిల్మ్ రానున్నట్లు తెలిపారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు- వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఇందులోభాగంగా ఇప్పటికే 'మహాకాళీ'ని ప్రకటించారు. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం' అని 'మహాకాళీ'ని పరిచయం చేశారు. ఇప్పుడు ఈ 'అధీర' గ్లింప్స్‌ను 'ఓజీ' సినిమాలో చూపించాలని ప్లాన్‌లో ఉన్నట్లు- సమాచారం.

## కాంతారా చాప్టర్ 1 ట్రైలర్ విడుదల




2022లో రికార్డు సృష్టించిన 'కాంతర'.. మరోసారి దాన్ని రిపీట్ చేసేందుకు సిద్ధమైంది. దీనికి ప్రీక్వెల్‌గా 'కాంతార చాప్టర్ 1' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. రిషబ్ తన నటనతో ఆకట్టుకుంటున్నారు. రుక్మిణి వసంత్ మహారాణి పాత్రలో కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. శాండల్‌వుడ్ మల్టీ టాలెంటెడ్ సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు రిషబ్ శెట్టి. కాంతార సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన రిషబ్ శెట్టి ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో కాంతార చాప్టర్ 1లో నటిస్తున్నాడు. ఈ మూవీ అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది రిషబ్ శెట్టి టీం.

## తెలుగు రాకపోయినా పరదా ఆకట్టుకుంది



మలయాళ నటి దర్శన రాజేంద్రన్ తన ఎంపికల తో ఎప్పుడూ ప్రత్యేకతను చూపిస్తూ ముందుకు సాగుతోంది. భాష అడ్డంకి కాదని, మంచి కథ ఉంటే ఎక్కడైనా నటిస్తానని ఆమె స్పష్టం చేసింది. ఇటీ-వల అనుపమ పరమేశ్వరన్‌తో కలిసి నటించిన 'పరదా' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన దర్శన, ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె మాట్లాడుతూ.. నాకు తెలుగు అస్సలు రాకపోయినా, పరదా స్క్రిప్ట్ నన్ను ఆకట్టుకుంది. అందుకే ఈ సినిమాలో నటించాను. భాషను తర్వాత నేర్చుకున్నా. మంచి కం-టె-ంట్ ఉన్న కథ వస్తే భాషతో సంబంధం లేదు. మొదట్లో ఒక భాష రాకపోతే అందులో నటించడం కష్టం అనుకున్నా. కానీ ఇప్పుడు అనిపిస్తోంది మంచి స్క్రిప్ట్ ఉంటే ఏ భాషలోనైనా చేస్తా అని తెలిపింది. అలాగే పాత్రల ఎంపిక పై తన అభిప్రాయం వెల్లడిస్తూ.. ఒకే రకమైన పాత్రలను పదే పదే చేయడం నాకు ఇష్టం లేదు. ఆలా చేస్తే నా నటనలో వైవిధ్యం ఉండదు. స్క్రిప్ట్ విన్నప్పుడు అది నాకు సుపరిచితంగా అనిపిస్తే అటు-వంటి పాత్రలను తప్పించుకుంటాను. కానీ కొత్తదనం ఉన్న ప్రత్యేకమైన పాత్రలు వస్తే మాత్రం వాటికి ఎప్పుడూ నో చెప్పలేనని చెప్పుకొచ్చింది. దర్శన వ్యాఖ్యలు ఆమెకు ఉన్న కథ పట్ల ఉన్న ఆసక్తి, భిన్న తను వెతుక్కునే తపనను చూపుతున్నాయి. దీంతో భవిష్యత్తులో ఆమె మరిన్ని విభిన్న భాషల్లో, విభిన్న పాత్రల్లో కనిపించే అవకాశం ఉందని చెప్పవచ్చు.

# మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

### 47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిరు ఎమోషన్

తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి

కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు



శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపుడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ రెండింటితో పాటు- శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి.



# కత్తితో కనిపించిన పవన్






### పవన్ ఓజి ట్రైలర్ విడుదల

పవన్ కల్యాణ్ అభిమానులతోపాటు- తెలుగు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' -ట్రైలర్ వచ్చేసింది. ఆదివారం ఉదయమే రిలీజ్ చేస్తామని ఊరించిన చిత్ర బృందం.. తాజాగా విడుదల చేసింది. పవన్ కల్యాణ్ ÷-టసైలిష్ లుక్స్, తమన్ నేపథ్య సంగీతం ట్రైలర్‌లో హైలైట్‌గా ఉన్నాయి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టర్ ఓజాస్ గంభీరగా నటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ విలన్ పాత్ర పోషించారు. ప్రియాంక మోహన్ హీరోయిన్. ఈ సినిమా ఈ నెల 25న బాక్సాఫీసు ముందుకు రానుంది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వర్షం కురిసినా అభిమానుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. వేలాది మందితో స్టేడియాం కిక్కిరిసిపోయింది. పవన్ కల్యాణ్ స్టేజీపైకి కత్తిని చేతిలో పట్టుకుని మెగా స్టైల్లో వేదికపైకి ఎంట్రీ- ఇవ్వడం అభిమానులకి మాంచి కిక్ ఇచ్చింది. పవనన్నా ఎలివేషన్ ఓ రేంజ్‌లో ఉందని కామెంట్ చేస్తున్నారు.. ఈ ఎంట్రీకి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు మాత్రం చాలా రోజుల తర్వాత పవన్ కళ్యాణ్‌ని మళ్లీ సినిమాటిక్ లుక్‌లో చూశామని, అదిరిపోయిందంతే అని కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ వేడుకలో పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. సుజీత్ నాకు పెద్ద అభిమాని. కథను ముక్కలు ముక్కలుగా చెప్పినా, డైరెక్షన్‌లో మాత్రం అదరగొట్టాడు. థమన్ ఈ సినిమాకు ఇంకో హీరో లాంటివాడు. ఈ సినిమాలో నేను బాగా ఇన్వాల్వ్ అయ్యాను... డిప్యూటీ- సీఎం అన్న విషయమే మర్చిపోయాను, అని మాట్లాడి అభిమానులను ఆకట్టుకున్నారు పవన్ కళ్యాణ్.ఖుషి సినిమా తరువాత నా ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఒక సినిమా కోసం ఎదురుచూస్తున్నారని తెలిసింది. ఇప్పుడు అదే సినిమా ఓజి అని చెప్పారు. ఇక సుజిత్ టీమ్ చాలా బాగుంది. ఇలాంటి టీమ్ నా మొదట్నుంచి ఉంటే నేను రాజకీయాల్లోకి వచ్చేవాడినే కాదు,' అంటూ పవన్ స్పెషల్‌గా సుజీత్ టీ-మ్‌ను పొగడ్తలతో ముంచెత్తారు.

# రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న క్వింటన్ డికాక్

సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ క్వింటన్ డికాక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే రిటైర్మెంట్ వెనక్కితీసుకుంటున్నట్లు ప్రకటించాడు. 2023 వన్డే వరల్డ్?కప్ టోర్నీతో వన్డేలకు గుడ్? బై చెప్పాడు. ఆ తర్వాత ఏడాది అమెరికా, వెస్టిండీస్ సంయుక్త వేదికగా జరిగిన 2024 టీ20 వరల్డ్?కప్?లో ఆడాడు. ఈ టోర్నీ ఫైనల్? మ్యాచ్ తర్వాత సఫారీ జట్టు తరఫున డికాక్ మళ్లీ బరిలోకి దిగలేదు. ఇప్పుడు రిటైర్మెంట్ వెనక్కితీసుకోవడంతోనే వచ్చే నెలలో పాకిస్థాన్?తో జరగనున్న టీ20, వన్డే జట్టులో చోటు దక్కించుకున్నాడు.? అయితే టీ20 వరల్డ్?కప్ తర్వాత పొట్టి ఫార్మాట్?లో ఆడకపోయినా, రిటైర్మెంట్ మాత్రం ప్రకటించలేదు. ఇక టెస్టులకు 2021లోనే రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే ఏడాది టెస్టుల్లో సౌతాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించాడు. గతేడాది డికాక్?కు సెంట్రల్ కాంట్రాక్ట్? దక్కించుకోలేదు. ఇక తాజాగా రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న వెంటనే రెండు ఫార్మాట్లలో జట్టులో చోటు దక్కించుకున్నాడు. వరల్డ్?కప్? టోర్నమెంట్లకు ముందు డికాక్ తిరిగిరావడం సౌతాఫ్రికా జట్టుకు బూస్ట్ ఇస్తుందనే చెప్పుకోవాలి.అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్?కప్, ఆపై సంవత్సరం వన్డే ప్రపంకకప్ టోర్నమెంట్ ఉన్న నేపథ్యంలో డికాక్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, సౌతాఫ్రికా వచ్చే నెల నమీబియా, పాకిస్థాన్ పర్యటనలకు వెళ్లాల్సి ఉంది. ఇందులో అక్టోబర్ 11న నమీబియాతో ఏకైక టీ20, ఆ తర్వాత పాక్? టూర్?లో రెండు టెస్టులు, మూడు టీ20, మూడు వన్డే మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. పాక్ పర్యటన అక్టోబర్ 12న ప్రారంభమై నవంబర్ 08న ముగుస్తుంది. కాగా, 2013లో అంతర్జాతీయ వన్డే క్రికెట్?లో అరంగేట్రం చేశాడు. మొత్తం 155 వన్డేల్లో 45.75 సగటుతో 6770 పరుగులు చేశాడు. ఇందులో 21 సెంటరీలు, 30 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టీ20ల్లో 92 మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 2584 పరుగులు, 54 టెస్టుల్లో 3300 రన్స్ చేశాడు. అయితే 2021లో డికాక్ ఆఖరి టెస్టు ఆడాడు. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లో చోటు దక్కించుకోలేదు. 2023 వన్డే వరల్డ్?కప్?లో డికాక్ పలు రికార్డులు ఖాతాలో వేసుకున్నాడు. వరల్డ్?కప్?లో హిస్టరీలో అత్యధిక సెంచరీలు బాదిన దక్షిణాఫ్రికా క్రికెటర్ల జాబితాలో రెండో స్థానం సాధించాడు. దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్(4) తర్వాత హాషీం ఆమ్లా (2), ఫాఫ్ డుప్లెసిస్ (2), హర్షల్ గిబ్స్ (2)తో సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నాడు.

## వెంకీ, త్రివిక్రమం కాంబోలో మూవీ

### రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్





వెంకటేశ్, త్రివిక్రమ్ శ్రీనివాస్.. టాలీవుడ్‌లో ఈ కాంబినేషన్‌కు ఉన్న క్రేజే వేరు. త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగ్స్ అందించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలు ఆల్‌టైమ్ ఎవర్‌గ్రీన్ సూపర్ హిట్ సినిమాల జాబితాలో ఉంటాయి. ఇక ఈ ఇద్దరూ కలిసి కొత్త సినిమాకు ఫుల్ -టైం పనిచేయబోతున్నారని తెలిసిందే. వెంకీ 77 వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గ్రాండ్‌గా లాంచ్ అయింది. కాగా ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా..? అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం అదిరిపోయే న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. తాజా కథనాల ప్రకారం వెంకీ 77 అక్టోబర్ మొదటి వారంలో సెట్స్‌పైకి వెళ్లనుంది. హైదరాబాద్‌లో ఫస్ట్ షెడ్యూల్ కొనసాగనుందట. అంతేకాదు కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టిని హీరోయిన్‌గా ఫైనల్ చేయనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు వస్తున్నా..ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సీనియర్ నిర్మాత ఎస్ రాధాకృష్ణ తెరకెక్కించనున్నారు. ఫ్యామిలీ ఎంటర్-టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించనున్నాడని తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు వెంకీ.

## దుల్కర్ నా బెస్ట్ ఫ్రెండ్

### కొత్తలోక హీరోయిన్ కళ్యాణి



మలయాళీ బ్యూటీ అయినప్పటికి కళ్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, తాజాగా విడుదలైన 'కొత్త లోక'లో సూపర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు చేసిన ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీ-వల ఇంటర్వ్యూలో కళ్యాణి తన కెరీర్‌తో పాటు- వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నై లో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను. కానీ 'కొత్త లోక' కోసం నేను ఆరు నెలలు స్పెషల్ ట్రెనింగ్ తీసుకుని యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఇది నాకు కొత్త అనుభవం అని చెప్పింది. అలాగే తన స్నేహితుడు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ.. సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ బెస్ట్ ఫ్రెండ్. నాకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, లేదా ఏదైనా సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్‌కే చేస్తాను. ఆయన నాకు చాలా సపోర్ట్‌గా ఉంటారని చెప్పి తన బంధాన్ని బయటపెట్టింది. కళ్యాణి ప్రస్తుతం మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ, విభిన్న పాత్రల ద్వారా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది.

# అభిషేక్ శర్మ రికార్డుల మోత..



భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్లో వీర విహారం చేశాడు. ఆదివారం రాత్రి పాక్‌తో జరిగిన మ్యాచులో అభిషేక్ 39 బంతుల్లో 74 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. ఈ ఇన్నింగ్స్ లో తొలి బంతికే సిక్స్ కొట్టి ఔరా అనిపించాడు. అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికి రెండు మ్యాచ్‌లలో సిక్స్‌లు బాదిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు.

అభిషేక్ నిన్నటి %×చీణ జం ూాఖ% మ్యాచులో 6 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. ఈ భారత బ్యాట్స్‌మన్ కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. దీంతో పాకిస్తాన్ మీద అత్యంత వేగంగా అర్ధ సెంచరీ సాధించిన భారత బ్యాటర్‌గా ఘనత సాధించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌కుగానూ అభిషేక్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. పాకిస్తాన్తో జరిగిన మ్యాచ్లో తన గురువు యువరాజ్ రికార్డును కూడా అభిషేక్ శర్మ బద్దలు కొట్టాడు. భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఎల్లప్పుడూ హై-వోల్టేజ్ పోరు తప్పదు. ఈ మ్యాచ్లో ఆటగాళ్లు భారీ పరుగుల కోసం ప్రయత్నిస్తారు. అదే సమయంలో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్లో అత్యంత వేగంగా అర్ధ శతకాలు బాదిన ఆటగాళ్లలో 2 దేశాల బ్యాటర్లు ఉన్నారు. ఈ జాబితాలో మహ్మద్ హాఫీజ్ నెంబర్ వన్ గా ఉన్నాడు.భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్లో అత్యంత వేగంగా అర్ధ శతకం సాధించిన రికార్డు పాకిస్తాన్ బ్యాటర్ మహమ్మద్ హాఫీజ్ పేరిట ఉంది. హాఫీజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా 23 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు.భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అభిషేక్ పాకిస్తాన్తో నిన్న జరిగిన మ్యాచ్లో దాదాపు 190 స్ట్రైక్ రేట్‌తో 74 పరుగులు చేశాడు. అభిషేక్ కేవలం 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు.భారత ఆల్ రౌండర్ బ్యాటర్ యువరాజ్ సింగ్ ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచాడు. యువరాజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 29 బంతుల్లో అర్ధ శతకం చేశాడు. పాకిస్తాన్ బ్యాటర్ ఇఫ్తిఖర్ అహ్మద్ ఈ జాబితాలో 4వ స్థానంలో నిలిచాడు. ఇఫ్తిఖర్ 2022లో మెల్‌బోర్న్ వేదికగా భారత్‌తో జరిగిన మ్యాచ్లో 32 బంతుల్లో అర్ధ శతకం బాదాడు. పాకిస్తాన్ బ్యాటర్ మిస్బా ఉల్ హక్ ఈ జాబితాలో 5వ స్థానంలో ఉన్నాడు. 2007లో దర్బన్లో జరిగిన మ్యాచులో మిస్బా 33 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు.పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచులో వేగంగా హాఫ్ సెంచరీ చేసిన భారత బ్యాటర్ గా నిలిచాడు. అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికే సిక్సర్లు రెండు మ్యాచులలో కొట్టిన తొలి భారత బ్యాటర్ అభిషేక్. దాంతో పాటు అత్యంత వేగంగా 50 సిక్సర్లు బాదిన తొలి బ్యాటర్ కూడా ఇతడే. టీ20ల్లో ఎదుర్కొన్న అతి తక్కువ బంతుల్లోనే 50 సిక్స్‌లు బాదిన రికార్డు సాధించాడు. తాను ఎదుర్కొన్న 331 బంతుల్లో అభిషేక్ శర్మ 50 సిక్సర్లు బాదాడు. గతంలో ఈ రికార్డు వెస్టిండీస్ బ్యాటర్ ఎవిన్ లూయిస్ (366 బంతుల్లో) పేరిట ఉండేది. ఈ జాబితాలో 3వ స్థానంలో రస్సెల్, 5వ స్థానంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు.



# కీలక ఆటగాళ్లను వదులుకోనున్న ఆర్సీబీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘనంగా ఆరంభించాలని చూస్తోంది. రజత్ పాటిదార్ నాయకత్వంలో జట్టు గత ఎడిషన్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌లో ఓడించి తొలి ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇదే ఉత్సాహం వచ్చే సీజన్ స్టార్ట్ చేయాలని ప్లాన్ చేస్తోంది. అందుకే జట్టులో మార్పులు చేర్పులకు డిసెంబర్‌లో జరిగే వేలంలో పాల్గొనేందుకు కసరత్తు షురూ చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం డిసెంబ్‌లో మినీ వేలం నిర్వహిస్తారు. ఇందులో ఆటగాళ్లను కొనుగోలు చేసి జట్లలో కొన్ని మార్పులు చేయాలని అన్ని టీంలు చూస్తాయి. వేలంలో పాల్గొనేందుకు వీలుగా ముందు జట్లు కొంతమంది ఆటగాళ్లను రిలీజ్ చేస్తాయి. అలాంటి పనే ఆర్సీబీ కూడా చేయబోతోంది. ఆర్సీబీ నలుగురు ఆటగాళ్లను విడుదల చేయవచ్చని తెలుస్తోంది. ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఇండియన్ ప్రీమియర్ లీగ్2025 కంటే ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 8.75 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. అతను 2022 నుంచి 2024 వరకు పంజాబ్ కింగ్స్ తరపున 11.50 కోట్లకు ఆడాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో అతని ప్రదర్శన తీవ్ర నిరాశపరిచింది, చనాలను అందుకోలేకపోయింది. అతను 8 ఇన్నింగ్స్‌లలో 112 పరుగులు చేశాడు. తన బౌలింగ్‌లో పెద్దగా రాణించలేకపోయాడు. కేవలం 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అందుకే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 వేలానికి ముందు లివింగ్‌స్టోన్‌ను విడుదల చేయాలని ఆర్సీబీ భావిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. గత సీజన్‌లో గాయపడిన దేవదత్ పాడిక్కల్ స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మయాంక్ అగర్వాల్‌ను నియమించుకుంది. అతను 2025లో ఆర్సీబీ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడాడు, 148.43 స్ట్రైక్ రేట్‌తో 95 పరుగులు చేశాడు. తదుపరి సీజన్‌కు పాడిక్కల్ అందుబాటులో ఉంటాడు, కాబట్టి వేలానికి ఎక్కువ డబ్బు సంపాదించడానికి జట్టు మయాంక్‌ను విడుదల చేయడాన్ని మొగ్గు చూపే అవకాశం ఉంది. మయాంక్ అగర్వాల్ రికార్డులో ఐదు జట్లకు 131 మ్యాచ్‌లు ఉన్నాయి, 2,756 పరుగులు చేశాడు. అతను ఒక సెంచరీ మరియు 13 హాఫ్ సెంచరీలు చేశాడు.

దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగి ఎంగ్డి మంచి బౌలర్, కానీ అతను పెద్దగా ప్రభావం చూపలేదు. అతన్ని మొదట చెన్నై, తరువాత ఢిల్లీ క్యాపిటల్స్ 50 లక్షలకు కొనుగోలు చేశాయి. గత ఎడిషన్‌కు ముందు, అతన్ని బెంగుళూరు 1 కోటి రూపాయలకు కొనుగోలు చేసింది. ఇది అతని బేస్ ప్రైస్. అయితే, అతను మొత్తం సీజన్‌లో కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, 4 వికెట్లు తీసుకున్నాడు. రికార్డుల గురించి చెప్పాలంటే, 2018 నుంచి ఆడుతున్న లుంగి ఎంగ్డీ 16 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, ఏ సీజన్‌లోనూ అతను అన్ని మ్యాచ్‌లు ఆడలేదు. ఆ మ్యాచ్‌లలో అతనికి 29 వికెట్లు ఉన్నాయి.బెంగుళూరు వేలానికి ముందు అతన్ని విడుదల చేయవచ్చు.లియామ్ లివింగ్‌స్టోన్ 49 మ్యాచ్‌లలో ఏడు హాఫ్ సెంచరీలతో సహా 1051 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 158.76, 13 వికెట్లు కూడా తీసుకున్నాడు.

# పాకిస్థాన్‌తో మాకు పోటీ ఏంటి?

### టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

భారత్-పాకిస్తాన్ మ్యాచ్ ఇకపై బిగ్గెస్ట్ రైవలరీ మ్యాచ్ కాదని టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నారు. ఇరు జట్ల గెలుపోటములు తెలుసుకుంటే.. ఇది గొప్ప రైవలరీ అవ్వదని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు పాకిస్థాన్ ఫ్యాన్స్ మండిపోయేట్టు చేస్తున్నాయి.ఆసియా కప్ 2025 సూపర్ 4 రౌండ్‌లో భారత్ తన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఓడించింది. ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో వారు 172 పరుగుల లక్ష్యాన్ని సులభంగా సాధించారు. పాకిస్తాన్‌పై భారత జట్టు భారీ విజయం సాధించిన తర్వాత.. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్‌లో పాకిస్థాన్ జట్టుపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. పాక్ జట్టుపై చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ ఫ్యాన్స్ విపరీతంగా వైరల్ చేస్తున్నారు. భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ రైవలరీ మ్యాచ్ కాదని.. పాకిస్థాన్ బలమైన జట్టు కాదని ఆయన చేసిన ప్రకటనతో పాకిస్థాన్ ఫ్యాన్స్ అందరూ మండిపడుతున్నారు. ఈ క్రమంలో టీమ్ఇండియా ఫ్యాన్స్ మాత్రం పండగ చేసుకుంటున్నారు. ఆదివారం దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో సల్మాన్ అలీ అఘా కెప్టెన్సీలోని పాకిస్థాన్ జట్టును టీమ్ఇండియా మరోసారి మట్టికరిపించింది. ఈ పరిస్థితిలో మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ గురించి ఒక ప్రశ్నను లేవనెత్తారు. సూర్యకుమార్ ఆలోచించకుండా.. "నేను ఈ ప్రశ్నకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. మీరందరూ భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ గురించి ప్రశ్నలు అడగడం మానేయాలని నేను భావిస్తున్నాను" అని స్పందించారు. "రెండు జట్లు 15-20 మ్యాచ్‌లు ఆడగా.. గెలుపు-ఓటముల రికార్డు 7-7 లేదా 8-7 అయితే, అది మంచి రైవలరీ మ్యాచ్ అంటారు. అలాంటివి అసలైన మ్యాచ్‌లు. కానీ గెలుపు-ఓటముల రికార్డు 13-0 లేదా 10-1 లాగా ఏకపక్షంగా ఉంటే.. దానిని రైవలరీ మ్యాచ్ అని ఎలా పిలుస్తారు? మేము వారి కంటే మెరుగైన క్రికెట్ ఆడాము" అని టీమ్ఇండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ కుండబద్ధలు కొట్టారు. గత ఎనిమిది రోజుల్లో భారత్ రెండుసార్లు పాకిస్థాన్‌ను ఓడించినందున సూర్యకుమార్ కామెంట్స్ ఇప్పుడు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. సూపర్ 4 రౌండ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 171 పరుగులు చేసింది. 172 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 18.5 ఓవర్లలోనే విజయం సాధించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ల కృషితో ఈ విజయం సాధ్యమైంది.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609